

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 13 జనవరి 2026 | 17 పేజీలు


# జిల్లాల పునర్విభజనకు రంగం సిద్ధం






- శాస్త్రీయ ప్రాతిపదికన జిల్లాల సరిహద్దుల పునర్నిర్మాణం
- రిటైర్డ్ జడ్జివిశ్రాంత అధికారులతో ప్రత్యేక కమిటీ
- ఆరు నెలల్లో నివేదిక - ఆపై కీలక నిర్ణయాలు
- ప్రస్తుత 33 జిల్లాలపై సమగ్ర అధ్యయనం
- ఒక్క నియోజకవర్గం-నాలుగు జిల్లాల సమస్యకు పరిష్కారమా?
- జనాభా, భౌగోళిక సౌలభ్యం ఆధారంగా కొత్త సర్దుబాటు
- ఏ జిల్లాలు కొనసాగుతాయి? ఏవి విలీనమవుతాయి?
- ప్రజల మధ్య చర్చకు దారితీసిన సీఎం ప్రకటన
- జిల్లాల పటంలో మార్పులు తప్పవా?

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన తాజా ప్రకటన రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ విస్తృత చర్చకు దారితీసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 10 నుంచి 33కు పెంచిన విషయం తెలిసిందే. ఆ సమయంలో "ప్రజలకు పాలన మరింత చేరువ కావాలి" అన్న ఉద్దేశంతో జిల్లాల విభజన జరిగిందని ప్రభుత్వం పేర్కొంది. అయితే కాలక్రమేణా ఈ విభజన వల్ల ఏర్పడిన పరిపాలనా అసమతుల్యతలు, ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భౌగోళిక అసౌకర్యాలు ఇప్పుడు కొత్త ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. 2లో

## క్రీడలతో మానసిక ఉల్లాసం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య రాజన్న సిరిసిల్ల

(వివరాలు లోపలి పేజీల్లో)

## బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య కరీంనగర్

(వివరాలు లోపలి పేజీల్లో)

## నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు సామాజిక బాధ్యత

● ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సూర్య రాజన్న సిరిసిల్ల

(వివరాలు లోపలి పేజీల్లో)

# వీడిన యువకుడి అదృశ్యం మిస్టరీ

## - వ్యవసాయ బావిలో లభించిన కారు పరికరాలు

సూర్య - మానకొండూర్:

మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన సంగెం రాజు(30)అనే యువకుడి అదృశ్యంపై మిస్టరీ వీడినట్లు మానకొండూర్ సిఐ సంజీవ్ సోమవారం తెలిపారు.సిఐ సంజీవ్,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఊటూర్ గ్రామానికి చెందిన సంగెం నాగయ్య-స్వరూప దంపతుల





కుమారుడు సంగెం రాజు హైదరాబాద్ లో ప్రైవేట్ ఉద్యోగం చేసు కుంటూ జీవిస్తున్నాడు. రాజు ఈ నెల 4న సాయంత్రం హైదరా బాద్‌లో ఓ కారు ట్రావెల్స్ లో స్విఫ్ట్ డిజైర్ కారును సెల్ఫ్ డ్రైవింగ్‌కు అద్దెకు తీసుకుని ఊటూరుకు బయలుదేరాడు.స్వగ్రామం వెళు తున్నానని,మిత్రులకు,తల్లికి చెప్పి బయలు దేరాడు.రాజు మరుసటి రోజు ఇంటికి రాకపోవ డంతో రాజు అదృశ్యం అయినట్లు అనుమానం తో కుటుంబ సభ్యులు (మిగతా 2లో)

స్మార్ట్ ఫోన్ కాదు

# స్మార్ట్ మనస్సు పెంచుకోండి

- జాతీయ యువజన దినోత్సవంలో యువతకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



స్వామి వివేకానంద జయంతిని పురస్కరిం చుకుని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని (మిగతా 2లో)



# జిల్లాల పునర్విభజనకు రంగం సిద్ధం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర అధ్యయనం కోసం రిటైర్డ్ జడ్జి, విశ్రాంత సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీకి కనీసం ఆరు నెలల సమయం ఇచ్చి, శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరనుంది. ఆ నివేదిక ఆధారంగానే రాష్ట్రంలో మరోసారి జిల్లాల విభజన లేదా విలీనంపై నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

### - జిల్లాల విభజనలో లోపాలేంటి?

ప్రస్తుత జిల్లాల నిర్మాణంలో ప్రధాన సమస్యగా మారిందేమిటంటే---ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉండటం. దీని వల్ల ఎమ్మెల్యేలకు, అధికారులకు సమన్వయం కష్టంగా మారిందని సీఎం పేర్కొన్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, సమీక్ష సమావేశాల్లో స్పష్టత లేకుండా పోతుందని ఆయన అభిప్రాయం. అంతేకాకుండా డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో మండలాల జనాభా సమానంగా లేకపోవడం కూడా పెద్ద సమస్యగా మారింది. కొన్ని జిల్లాల్లో జనాభా అత్యధికంగా ఉండగా, మరికొన్ని జిల్లాలు తక్కువ జనాభాతో పరిమితమయ్యాయి. ఇది నిధుల కేటాయింపు, సిబ్బంది నియామకాల్లో అసమానతలకు దారి తీస్తోంది.

### - ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉదాహరణ

జిల్లాల పునర్వ్యవస్థీకరణపై చర్చకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన ఉదాహరణగా నిలుస్తోంది. ఒకప్పుడు ఒకే జిల్లా గా ఉన్న కరీంనగర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు జిల్లాలుగా విభజించింది---కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల. విభజన సమయంలో ప్రజలకు పాలన చేరువ అవుతుందన్న ఆశలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం కొంతమేర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొన్ని మండలాలు భౌగోళికంగా దూరంగా ఉన్న జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి రావడం, అభివృద్ధి పనుల్లో ప్రాధాన్యత తగ్గిందన్న భావన, జిల్లా స్థాయి కార్యాలయాల మధ్య సమన్వయ లోపం వంటి అంశాలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.

### - ప్రజల్లో సందేహాలు -- జిల్లాలు ఉంటాయా? పోతాయా?

సీఎం ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా "ఏ జిల్లాలు కొనసాగుతాయి? ఏ జిల్లాలు విలీనమవుతాయి?" అన్న సందేహాలు మొదలయ్యాయి. ముఖ్యంగా చిన్న జిల్లాలు కొనసాగుతాయా లేదా అన్న అంశంపై ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని, పూర్తిగా కమిటీ నివేదిక ఆధారంగానే నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేస్తోంది. రాజకీయ ప్రయోజనాలకోసం కాకుండా, పూర్తిగా శాస్త్రీయంగా, పరిపాలనా సౌలభ్యం, ప్రజల అవసరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.




### - ముందు దారి ఏంటి?

రాబోయే ఆరు నెలలు తెలంగాణ పరిపాలనా భవిష్యత్తుకు కీలకంగా మారనున్నాయి. కమిటీ అధ్యయనం, నివేదిక, ప్రజాభిప్రాయం, రాజకీయ సమీకరణలు-కలిసి జిల్లాల పటాన్ని మార్చే అవకాశముంది. ఒకవేళ పునర్వ్యవస్థీకరణ జరిగితే, అది కేవలం జిల్లాల సంఖ్య మార్పుకే పరిమితం కాకుండా మండలాల సర్దుబాటు, డివిజన్ల పునర్నిర్మాణం వరకు వెళ్లే అవకాశం ఉంది. మొత్తానికి, సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ ప్రకటన తెలంగాణలో కొత్త పరిపాలనా చర్చకు తెరలేపింది. ప్రజలకు నిజంగా ఉపయోగపడేలా, పాలన మరింత సులభంగా, సమర్థవంతంగా మారుతుందా? లేక మరోసారి రాజకీయ విమర్శలకు దారి తీస్తుందా? అన్నది కాలమే తేల్చాలి.

## వీడిన యువకుడి ఆదృశ్యం మిస్టరీ

**(మొదటి పేజి తరువాయి)**

మానకొండూర్ పోలీస్ స్టేషన్లో ఈ నెల 5న ఫిర్యాదు చేశారు.ట్రావెల్స్ యాజమాన్యం జిపిఎస్ ట్రాక్ ఆధారంగా కారును వెతకడంతో వేగురుపల్లి గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో కారు ఉన్నట్లు కనుగొన్నారు. రాజు ఆదృశ్యంపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.వ్యవసాయ బావి వద్ద కారు వీల్ క్యాప్ లభించింది.కారు బావిలో పడినట్లు బావి గట్టుపై ఆనవాళ్లు కనిపించడంతో పోలీసులు వ్యవసాయ బావులు తోడే హిటాచి యంత్రాన్ని తెప్పించి బావిలో వెతకగా కారు బంపర్,డోర్ పరికరాలు లభించాయి.స్థానిక ఈతగాళ్లు బావిలో వెతకగా బావిలో దుర్వాసన రావడంతో రాజు మృతదేహం కూడా బావిలోనే ఉండే అవకాశం ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతున్నట్లు తెలిపారు.బావిలో నీరు అధికంగా ఉండటంతో విద్యుత్ మోటార్లు పెట్టి బావిలో నీటిని తోడుతున్నారు.బావిలో నుండి నీటిని తోడటం సోమవారం అర్ధరాత్రి వరకు పూర్తి అయ్యే అవకాశం ఉంది.నీరు పూర్తిగా తోడితే గాని మృతదేహం బావిలో ఉందా,లేదా అనేది తెలిసే అవకాశం ఉన్నట్లు సిఐ తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సంజీవ్ తెలిపారు.

## చెల్పూర్ లో మహిళలకు ముగ్గుల పోటీలు

**సూర్య, హుజురాబాద్ రూరల్:**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అందమైన రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కస్తూరి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఇష్టమైన ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందదాయకమని, మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో వీటిని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, విజేతలు దుంపేటి జ్యోతి, కంకల కావ్య, మోడం శివాత్మిక తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మినీ మేడారం జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

**- పాడి ఉదయ్ నందన్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



స్థానిక మండల కేంద్రంలోని సమ్మక్క – సారలమ్మ (మినీ మేడారం) జాతర 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు యూప్ టివి అధినేత, టూరిటో వ్యవస్థాపకులు, సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి తెలిపారు. ?సోమవారం ఆయన వీణవంకలోని సమ్మక్క – సారలమ్మ గద్దెలను దర్శించుకుని, జాతర ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అర్ధ శతాబ్దపు వేడుకల నేపథ్యంలో జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ?కార్యక్రమంలో?దసరాపు ప్రభాకర్ (మాజీ జెడ్పీటీసీ), ?గంగాడి తిరుపతి రెడ్డి (మాజీ సింగిల్ విండో అధ్యక్షులు), ?రఘుపాల్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు), ?సమ్మిరెడ్డి (మాజీ ఉప సర్పంచ్), నాయకులు రవి, అశోక్, రాజు, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్ కాదు స్మార్ట్ మనస్సు పెంచుకోండి

**(మొదటి పేజి తరువాయి)**

కళాభారతిలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై యువతను ఉద్దేశించి ఉత్సాహభరితమైన ప్రసంగం చేశారు. యువత స్మార్ట్ ఫోన్‌లకే పరిమితం కాకుండా స్మార్ట్ మనస్సును పెంచుకోవాలని, వైఫై కంటే విల్ పవర్‌ను బలపర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే ధైర్యం, అన్యాయాన్ని ఎదురించే శక్తి యువతలో పెరగాలని ఆయన అన్నారు. స్వామి వివేకానంద భారతీయ సమాజాన్ని జాగృతం చేసిన మహానుభావుడని, నిరాశలో ఉన్న యువతను తట్టి లేపేందుకు ఆయన చెప్పిన మాటలు నేటికీ తారక మంత్రంలా పనిచేస్తాయని బండి సంజయ్ పేర్కొన్నారు. "నీ వెనుక ఏముందో కాదూ నీలో ఏముందో ముఖ్యము" అన్న స్వామి వివేకానంద సందేశం యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని తెలిపారు. దేశానికి బలహీనులు కాదు, బలవంతులు కావాలని, యువత తమ జీవితం కేవలం తమకోసం కాకుండా దేశం కోసం అంకితం చేయాలని సూచించారు. ప్రస్తుత కాలంలో యువత మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ గేమ్స్, మత్తు పదార్థాలకు బానిసలవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఈ దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండి చదువు, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. స్వామి వివేకానంద కలల భారతాన్ని సాకారం చేసేందుకు యువతే కీలక శక్తి అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో "వికసిత్ భారత్--2047" లక్ష్యంగా దేశం వేగంగా ముందుకు సాగుతోందని, యువత అభివృద్ధి,



క్రీడల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా ప్రతిభావంతులైన యువతకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెరుగుతాయని, యువత క్రీడల్లోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా యువజన అధికారి రాంబాబు, జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు అధికారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వివేకానంద ఆశయాలను జీవితంలో అమలు చేస్తూ దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటాలని కార్యక్రమం చివర్లో యువత ప్రతిజ్ఞ చేసింది.

# నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు సామాజిక బాధ్యత

**- ప్రతి పెట్రోల్ బంక్ యజమానులు అమలు చేయాలి -ప్రతి బంక్ లో ప్లెక్సీ లు ఏర్పాటు చేయాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ -హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే**

**-రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా అవగాహన**



**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

ప్రతి పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని పెట్రోల్ బంక్ యజమానులతో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మృతి చెందుతున్నారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 290 ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులేకేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా లినో హెల్మెట్ నో పెట్రోల్లి అమలు చేయాలని, బంక్ లలో పని చేసే సిబ్బందికి ఈ సమాచారం చేరవేసి పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ.. ప్రతి బంక్ యజమానులు తమ బంక్ లో నో హెల్మెట్ .. నో పెట్రోల్ ఫ్లెక్సీలు రెండు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో సహకరించాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా టీచర్స్ ప్రీమియం లీగ్ సీజన్ 5 ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య బోధించే ఉపాధ్యాయులు క్రీడల పట్ల మక్కువతో దివంగత మంకు రాజయ్య యాదిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.గతంలో పాఠశాలల్లో గంట పాటు ఆటల పోటీలకు ప్రత్యేక పీరియడ్ ఉండేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల్తో ఫ్రెండ్లీగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్న టీచర్ల ప్రమోషన్స్ ఇవ్వడం అభినందనీయమన్నారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సుమారు 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని మరో మారు డిఎస్సీ కోసం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గతంలో జీతాలు నెల మధ్యలో వచ్చేవని కానీ నేడు నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు..సిరిసిల్ల పట్టణంలో క్రీడాకారుల కోసం 5 ఎకరాల స్థలం కేటాయించామని తెలిపారు.ఎల్లప్పుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# డే కేర్ సెంటర్ సేవలు వృద్ధులు వినియోగించుకోవాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వర్చువల్ విధానంలో ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**






డే కేర్ సెంటర్ సేవలను వృద్ధులు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రణామ్ పేరిట ఏర్పాటు చేసిన వృద్ధుల డే కేర్ సెంటర్లను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో సోమవారం ప్రారంభించగా, సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్‌లో ఏర్పాటు చేసిన వృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...వృద్ధుల మానసిక ఉల్లాసం, భద్రత, సంరక్షణ లక్ష్యంగా ప్రణామ్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఈ డే కేర్ సెంటర్లలో లైబ్రరీ, ఇండోర్ గేమ్స్, టీవీ సదుపాయంతో అందుబాటులో ఉంటాయని వివరించారు. వృద్ధులకు ఉచితంగా స్నాక్స్‌తో పాటు టీ అందిస్తారని తెలిపారు. అలాగే దిన పత్రికలు, పక్ష, మాస పత్రికలు, కథల పుస్తకాలు, మ్యాగజైన్‌లు ఉంటాయని వివరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఐఆర్సీఎస్ జిల్లా అధ్యక్షుడు గుడ్ల రవి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జలపాల శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ... ఇంచార్జి కలెక్టర్ అభినందన**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఇన్స్పైర్ మానక్, ఆర్ఎస్ బీవీపీ పోటీల్లో రాణించిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ చూపాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ మానక్, ఆర్ఎస్ బీవీపీ పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు తమ ప్రాజెక్టులతో ప్రతిభ చూపగా, వారిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ సోమవారం అభినందించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలకు జిల్లా నుంచి ఏడు ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. రక్షణ నేపథ్యం ఉన్న ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను ఇస్రోకు తీసుకువెళ్లేందుకు తగిన ప్రణాళిక రూపొందించాలని జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్యను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా విద్యాధికారి వినోద్, జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబాన్ని పరామర్శించిన సేస్ చైర్మన్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలం బద్దనపల్లి గ్రామానికి చెందిన హోంగార్డ్ దేవయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు దేవయ్య కుటుంబాన్ని పరామర్శించారు.సెస్ చైర్మన్ చిక్కాల రామారావుతో తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్య, యూత్ సీనియర్ నాయకులు సిలివేరి చిరంజీవి తదితరులు ఉన్నారు.

## గాలిపల్లిలో స్వామి వివేకానంద జయంతి వేడుక

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం గాలిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద 164వ జయంతి వేడుక సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో స్వామి వివేకానంద చిత్రటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానువాడలో అంగరంగ వైభవంగా శ్రీ గోదా కళ్యాణం

**సూర్య బోయినపల్లి**

మండలంలోని మానువాడ గ్రామంలో ప్రతి ఏడాది ధనుర్మాసంలో వేంకటేశ్వర స్వామి ఆలయం లో నిర్వహించే శ్రీ గోదాదేవి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కట్ట గోవర్దన్ గౌడ్ ఆధ్వర్యంలో గోదాదేవి కల్యాణం వేద పండితులు మంత్రోచ్చా రణల మధ్య అత్యంత వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా సామూహిక కుంకు మపూజలో పాల్గొనగా, అనంతరం తీర్థ ప్రసాదాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఐరెడ్డి గీత మల్లారెడ్డి, చంద్రశేఖర్రావు, ఐరెడ్డి రాజి రెడ్డి, లచ్చయ్య, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు ప్రారంభించిన సర్పంచ్

**సూర్య తంగళ్లపల్లి**



సారంపల్లి గ్రామంలోని నూతన గ్రామ పంచాయతీ భవన పెండింగ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య నర్సయ్య, పాలక వర్గం. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తానని తెలిపిన సర్పంచ్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంశీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- ఎస్సై అశోక్, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు**

**సూర్య. ఇల్లంతకుంట**



యువకులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజులు అన్నారు. మండల కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తా ఆవరణలో ఇల్లంతకుంట స్వామి వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మామిడి పర్శ రాము ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 164వ జయంతి కార్యకమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ, గ్రామ పాలకవర్గం సభ్యులు, ఆర్ఎస్ఎస్ జిల్లా పర్యావరణ సంయోజక్ బత్తిని ఆంజనేయులు,ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,నార్ల రామ్ కిషన్,బొల్లం ధనుంజయ్,మధు పవన్ అమన్ అఖిల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, నాయకులు బత్తిని స్వామి,మల్లేశం, ఒగ్గు నరసయ్య యాదవ్, కునబోయిన బాలరాజు, శివ నిఖిల్ మామిడి హరీష్ నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాల శిక్షణతో బాలికల్లో ధైర్యం నింపుతున్న తైక్వాండో

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో బాలికల ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసాన్ని లక్ష్యంగా చేసుకుని శీతాకాలం ఉచిత తైక్వాండో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శీతాకాల సెలవుల సందర్భంగా బాలికలకు పూర్తిగా ఉచితంగా తైక్వాండో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణ ద్వారా బాలికలకు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునే నైపుణ్యాలు, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం తోపాటు క్రమశిక్షణ అలవడుతాయన్నారు.ఉచితంగా నిర్వహిస్తున్న ఈ తరగతులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ బాలికలను శిక్షణకు పంపించి ప్రోత్సహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, మాస్టర్ రమ్య హాజరై బాలికలకు ప్రత్యేక శిక్షణను అందించారు.శిక్షణ తరగతులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించి బాలికలను అభినందిస్తూ, బాలికల సురక్షిత భవిష్యత్తుకు ఇటువంటి క్రీడా శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.





నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

**జగిత్యాల**

మంగళవారం 13 జనవరి 2026 4


# యువత స్వామి వివేకానంద బోధనలు ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలోని స్వామి వివేకానంద విగ్రహానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చీఫ్ మినిస్టర్ కప్ అవగాహనలో భాగంగా టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ జగిత్యాల పట్టణం నుండి జగిత్యాల జిల్లా వివిధ మండలాలలో కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువతకు స్పూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వ వ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద



అన్నారు. యువత చెడు అలవాట్లకు మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల ద్వారా తన భవిష్యత్తును మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల ఆసక్తి పెంచుటకు గత రెండు సంవత్సరాలుగా చీఫ్ మినిస్టర్ కప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యువత లక్ష్యసాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని, సమాజ సేవను తమ జీవిత లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివేకానందుని ఆలోచనలు నేటి యువతకు దిశానిర్దేశకమని, విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు.చీఫ్ మినిస్టర్ కప్ 2025 ఈనెల 17 నుండి ఫిబ్రవరి 23 వరకు గ్రామ పంచాయతీల నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ అధికారి రవి కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ క్రీడలకు సంబంధించిన కోచులు, క్రీడాకారులు, యువకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఓటర్ లిస్టులలో అవకతవకలు తొలగించాలి

**- మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మాజీ జెడ్పీ చైర్పర్సన్ వసంత ఓటర్ లిస్టులో తప్పుల తడఖ తొలగించాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తమకు అనుకూలమైన వార్డులలో తమ అనుచరులను ఓటర్లుగా నమోదు చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాలలోని వారినీ పట్టణంలో ఓటర్లుగా నమోదు చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్న ప్రజా గొంతుకగా ప్రజల కోసం పోరాడుతుంది అన్నారు. జగిత్యాల మున్సిపల్‌లో కూడా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి పనులు జరిగాయన్నారు.

## డే కేర్ సెంటర్ ప్రారంభం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జిల్లాలో ఒంటరిగా ఉన్న సీనియర్ సిటీజేన్స్ (వృద్దుల)కోసం బైపాస్ రోడ్డులో వయో వృద్దుల సంక్షేమ శాఖ తరపున డే కేర్ సెంటర్‌ను సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యువల్ గా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి బి.నరేశ్ మాట్లాడుతూ వృద్దులు సామాజికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ఈ డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వృద్దుల కోసం డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఆసుపత్రిలోని జెరియాట్రిక్ విభాగంతో డే కేర్ కేంద్రానికి లింక్ చేయడంతో వైద్యపరీక్షలతో పాటు,ఫిజియో థెరపీ సేవలు కూడా వృద్దులు పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావ్,పూసాల అశోక్ రావు, ఎమ్.డి.యాకూబ్, సత్యనారాయణ, ఎమ్.డి.ఇక్బాల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కథలపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,మల్యాల అధ్యక్షుడు ముకుంద దేవారెడ్డి,ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య,సూపరెండెంట్ చంద్రమోహన్,సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంబట్లలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహానుభావుడు స్వామి వివేకానంద అని పెంబట్ల సర్పంచ్ కొలపాక రాదరాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, వార్డు సభ్యులు తోట లక్ష్మణ్, తెలు విజయ, దొంగ జ్యోతి, ముద్దం చిరంజీవి, తోట మల్లయ్య,బొడ్డపెల్లి రాజేష్, మాజీ సర్పంచ్ రాజన్న, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, నాయకులు రమేష్, ప్రవీణ్, శేఖర్, మహేష్, శ్రావణ్,కార్ బార్ శ్రీకాంత్, ఆశ వర్కర్స్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లను తొలగించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా స్పీడ్ బ్రేకర్లు ఎక్కువగా ఉన్నాయని వీటిని తొలగించాలని మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్‌కు సోమవారం ప్రజావాణిలో కోరారు. జగిత్యాల మంచినీళ్లబావి నుండి మేడిపల్లి మండల కేంద్రం వరకు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో దాదాపు 30 స్పీడ్ బ్రేకర్లు ఉండడం వలన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నప్పుడు ప్రయాణికులు నడుము నొప్పికి గురయ్యే అవకాశం ఉంది అని వినతి పత్రంలో పేర్కొన్నారు.స్పీడ్ బ్రేకర్ వద్ద వాహన వేగం తగ్గించినప్పుడు వెనుక నుండి వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదం జరిగే అవకాశం కూడా ఉంది కావున స్పీడ్ బ్రేకర్లను రహదారుల నిబంధనల ప్రకారం మాత్రమే నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు.

## మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం మాదాపూర్ గ్రామంలో సోమవారం మృతి చెందిన కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు నీలగిరి విజయలక్ష్మి మోహన్ రావు లమామ అలాగే కోరుట్ల పట్టణానికి చెందిన ఈనాడు పాత్రికేయులు సురేష్ మాతృమూర్తి మృతి చెందగా వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు అలాగే కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన ఇరువురు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు పరామర్శలలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 36 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల,మెట్పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంఘ భవన నిర్మాణం పనులను అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలోని మాల కుల సంఘం భవనం నిర్మాణం పనులను అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్ దావ తిరుపతికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకు సంఘం స్వంత భూమి విక్రయించి, నూతన భవన నిర్మాణం చేపట్టగా మాల కులానికే చెందిన ఓ వ్యక్తి ఉద్దేశ్య పూర్వకంగా నిర్మాణ పనులను అడ్డుకుంటున్నాడని, అదేవిధంగా సంఘాన్ని నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు.సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిప్పన్నపేట మాల కుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్బంగా మహిళలకు ముగ్గుల పోటీలు

**సూర్య,రాయికల్**



మండలం లోని కట్కాపూర్ గ్రామంలో సంక్రాంతి శుభసందర్భంగా గ్రామ సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంను గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై,ముగ్గులు వేయగా మొదటి బహుమతి బల్లూరి కవిత,రెండవ బహుమతి ఇట్యేని భాగ్యలక్ష్మి విజేతగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు బహుమతిగా సారీలు పంపిణీ చేసారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయికల్ ఎంపీవో సుష్మ,సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి,ఉపసర్పంచ్ కుర్ర గణేష్, కార్యదర్శి రాజశ్రీ,వార్డు మెంబర్లు రంజిత్, రాజు, పద్మ, గౌతమి, విక్కీని లక్ష్మీ,రాజు, శ్రావణ్, గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానందకు ఘన నివాళులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో వివేకానందుని జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి వారి ఫోటోకు పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది.భారతీయుల గొప్పతనాన్ని విశ్వవ్యాప్తికి చాటి చెప్పిన ఆధ్యాత్మిక గురువు వివేకానందుడు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలవాల తిరుపతి, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, సీనియర్ నాయకులు రాగిల్ల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, రాపర్తి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, మరిపెల్లి సాగర్, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, దుబ్బెట్టి మమత, సింగం పద్మ, మామిడాల రాజగోపాల్, చిట్యాల రమేష్, దురిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 13 జనవరి 2026 

## యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద

### - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**

స్వామి వివేకానంద యువతకు మార్గదర్శకుడు అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ తన బోధనలతో భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని అన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పి యువతను మేల్కొల్పిన దార్శనికుడు వివేకానందుడు అని కొనియాడారు. ఆయన జీవిత గాథను ప్రతి ఒక్క భారతీయుడు, ముఖ్యంగా



యువకులు చదవాలని అన్నారు. ఆయన బోధనలను పాటిస్తూ ఆయన అడుగుజాడల్లో నడిస్తే యువతకు తిరుగు లేదని అన్నారు. ఆయన చిన్న వయసులోనే కాలంచెల్లి, మన మధ్య లేకపోయినాప్పటికీ సూర్యచంద్రుడు ఉన్నంతకాలం ఆయన ఆదర్శాలు మాత్రం ఉంటాయన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సామల హరికృష్ణ, జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, ఊట్ల వరప్రసాద్, ఎం. రవీందర్, గజభింకార్ శ్రీనివాస్, అమిరిశెట్టి రాజలింగం, డి. రాజయ్య, చింతల రాజు, పల్ల సురేష్, అమీనుద్దీన్, దూడం లింగమూర్తి, గోరె, ఆవుల శివకృష్ణ, సాదుల కరుణాకర్, జూపాక కుమారస్వామి, ప్రకాష్ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## యువతలో క్రీడాస్ఫూర్తి నింపే దిశగా సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ పెద్దపల్లిలో ఘనంగా జరిగింది. పెద్దపల్లి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ ఆధ్వర్యంలో ర్యాలీని పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు క్రీడా జ్యోతినీ వెలిగించి ప్రారంభించారు. క్రీడల ద్వారా యువతను సరైన దిశలో నడిపించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే సీఎం కప్ ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ క్రీడాజ్యోతి ర్యాలీ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రధాన రహదారి మీదుగా బస్టాండ్ వరకు కొనసాగి ప్రజల్లో క్రీడల పట్ల అవగాహన కల్పించింది. విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడల ప్రాధాన్యతను చాటిచెప్పారు. "క్రీడలతో ఆరోగ్యం –



ఆరోగ్యంతో అభివృద్ధి" అనే నినాదంతో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జెడ్పి సీఈవో కే నరేందర్, బీసీ డెవల ప్మెంట్ ఆఫీసర్ జే రంగారెడ్డి, ఆర్టిఏ రంగారావు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాజశేఖర్, సుల్తానా బాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, పేట అధ్యక్ష కార్యదర్శులు దాసరి రమేష్, సురేందర్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కనుకుంట్ల లక్ష్మణ్, సిటీ కేబుల్ సదానందం, ఏ ఎం ఓ పీఎం షేక్,కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు తోట శంకర్, బేస్ బాల్ అసోసియేషన్ వాసు, టేబుల్ టెన్నిస్ అసోసియే షన్ కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, ఇండియన్ ఖో ఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్, సీనియర్ క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయ కులు, విద్యార్థులు పాల్గొన్నారు. సీఎం కప్ పోటీలు యువతకు ఉత్సాహాన్ని నింపుతూ క్రీడల వైపు ఆకర్షించేలా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

## సంక్రాంతి పండగకి ఊరు వెళ్తున్నారా... తస్మాత్ జాగ్రత్త...

**- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**- పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా.. ఇంట్లో డబ్బులు నగదు ఉంచి వెళ్తున్నారా అయితే తస్మా త్ జాగ్రత్త ఇలా వెళ్లే సమయంలో ఇంటిపక్క వాళ్ళని కానీ వాచ్మెన్ కానీ అలార్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో మీ వివరాలు తెలియజేస్తే గస్తీ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని పెద్దపెల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపారు. లేకపోతే మీరు ఊరి నుంచి తిరిగి వచ్చే లోపు మీ ఇల్లు గుల్ల కావడం ఖాయం అని హెచ్చరిస్తు_న్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణం నుండి సొంత ఊర్లకు వెళ్లే వాళ్ల ఇళ్లను టార్గెట్ గా చేసుకొని సంక్రాంతి దొంగలు ఇల్లు గుల్ల చేసే అవకాశం ఉంది కావున ఇంట్లోనే విలువైన వస్తువులు బ్యాంకు లాకర్ లోనైనా లేదంటే తమ వెంట తీసుకెళ్లాల్సిందిగా పోలీసులు సూచిస్తున్నారు. సంక్రాంతి నేపథ్యంలో దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాలుగా నియంత్రణ చర్యలు చేపట్టామని dail- 100 గానీ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ సెల్.8712659484, 8712656506 నందు సంప్రదించాలని తెలిపారు.

## జిల్లాలకు బీసీ మహనీయుల పేర్లు పెట్టాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తరువాత బీసీ మహనీయుల పేర్లను జిల్లాలకు పెట్టాలని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మెన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా చేసిన జిల్లాలను సరిదిద్ది పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్వ్యస్థీకరణ చేయాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. ఐతే జిల్లాలకు కేవలం అగ్రకుల నేతల పేర్ల పెట్టి చేతులు దులుపుకోవద్దని, బీసీల అభ్యున్నతి కోసం కృషి చేసిన బీసీ మహ నీయులు ఎందరో ఉన్నారని, వారి పేర్లను జిల్లాలకు పెట్టాలన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ లాంటి నేతల పేర్లు పెట్టక పోతే బీసీలందరిని ఏకతాటి పైకి తీసుకొచ్చి బీసీ ఉద్యమం బలోపేతం చేస్తామని తెలిపారు.

## డీఎల్పీవో ఆకస్మిక తనిఖీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బొంపల్లి గ్రామపంచాయతీని డివిజనల్ పంచాయతీ అధికారి దేవకి దేవి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా జీపీ రికార్డులను పరిశీలించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. సర్పంచ్ మౌనిక, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులను కలిసి గ్రామంలో గల పలు సమస్యలపై చర్చించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి సంపత్ ఉన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని పెద్దపెల్లి అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన మేకల మార్కెట్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని మేకల మార్కెట్‌లో ఇటీవల ఎన్నికైన స్థానిక రత్నాపూర్ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ లను సోమవారం మేకల మార్కెట్ నాయకులు ఘనంగా సన్మానించారు. మైసమ్మ దేవాలయంలో పూజారి శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించి బొకే అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఒర్రె సురేష్, ఒర్రె సదయ్య, అల్వాల వెంకన్న,అల్వాల తిరుపతి, బత్తిని ఐలయ్య, బనుక అంజి, ఎండీ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ ఓటర్ లిస్ట్ తుది జాబితా విడుదల

**సూర్య-సుల్తానాబాద్**



రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి సుల్తానాబాద్ మున్సిపల్ వార్డుల ఓటర్ లిస్ట్ తుది జాబితాను మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ ప్రకటించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఓటర్ లిస్ట్‌ను విడుదల చేసారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఓటర్ దరఖాస్తులు కు ఇచ్చిన గడువు లోపల 35 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 14 దరఖాస్తులను ఓటర్లను వారి వారి వార్డులలో చేర్చడం జరిగిందని మరో 21 దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయని తెలిపారు. 15 వార్డులలో 16824 ఓటర్లు ఉన్నారని అతి స్వల్పంగా 5వ వార్డులో 1003 ఓటర్లు, అత్యధికంగా 12 వ వార్డులో 1229 ఓటర్లు నమోదయ్యారని, 13 వార్డులలో దాదాపు 1000 నుండి 1100 ఓటర్లు ఉన్నారని తెలిపారు. 16 వ తేదీన పోలింగ్ స్టేషన్ ల వారిగా ప్రకటిస్తామని అన్నారు. అన్ని వార్డులకు సంబంధించి ఓటర్లు తమ ఓట్లు వినియోగించుకునేలా సర్వం సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, ఏఈ రాజ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీలో చెత్త తొలగింపు...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని హనుమంతుని పేట గ్రామంలో సర్పంచ్ మ్యాడ గోని శ్రీనివాస్ ఆద్వర్యంలో డ్రైనేజీలో పేరుకు పోయిన చెత్తను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడం వల్ల రోగాలు బారిన పడతారని విషయాన్ని గ్రామస్తులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల కుమార్, పంచాయతీ కార్యదర్శి అశోక్ గ్రామ ప్రజలు పాలక వర్గం ఉన్నారు.

## ఆదర్శంగా నిలిచిన

# కరీంనగర్ కమిషనర్ దంపతులు

### - కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మున్సిపల్ కమిషనర్ సతీమణి ప్రసవం

### - జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారుల అభినందనలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం రోజురోజుకు పెరుగుతున్నది. ఐఏఎస్ అధికారులు వారి కుటుంబ సభ్యులు సాధారణ ప్రజలు అత్యుత్తమ సేవలను ప్రభుత్వాసుపత్రిలో పొందుతున్నారు. ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో సేవలందించడంతో రోజురోజుకు ప్రభుత్వ ఆస్పత్రి సేవలపై పాజిటివ్ దృక్పథం పెరిగిపోతున్నది. ప్రైవేట్ ఆస్పత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులకే ప్రాధాన్యమి స్తున్నారు. ఇందుకు విశేషం ఏమిటంటే కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ఐఏఎస్ అధికారి ప్రఫుల్ దేశాయ్ సతీమణి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మాత శిశు కేంద్రంలో పండంటి పాపకు జన్మనిచ్చింది. మున్సిపల్ కమిషనర్ దంపతులు ఆదర్శంగా నిలిచారు. వారిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వైద్యాధికారులు సిబ్బంది అభినందించారు. గర్భవతి అయిన మున్సిపల్ కమిషనర్ సతీమణినీ కమిషనర్



ప్రఫులు దేశాయ్ ఆదివారం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయించారు. ఉమ్మనీరు తగ్గడంతో ప్రభుత్వ ప్రధానాస్పత్రి మాత శిశు కేంద్రంలో చేర్పించారు. సోమవారం గైనకాలజిస్టుల పర్యవేక్షణలో ఆమెకు ఆపరేషన్ చేశారు. అనుభవజ్ఞులైన గైనకాలజిస్టు నిపుణులైన వైద్య బృందం నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో డెలివరీని విజయవంతంగా నిర్వహించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ సతీమణి పండంటి పాపకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ప్రస్తుతం క్షేమంగా ఉన్నారు. ప్రత్యేక వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. హెచ్ఓడి గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మజ గైనకాలజిస్టులు డాక్టర్ దీప, సంగీత, సుహాసిని, పిల్లల వైద్య నిపుణులు వేణు, మల్లికార్జున్, అనస్థీసియా హెచ్ఓడి డాక్టర్ శంతన్, సంగీత నర్సింగ్ సూపరిండెంట్ సరిత పద్మశ్రీ రమ వైద్య సేవలు అందించారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాత్రం గర్భవతి అయిన తన సతీమణినీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం విశేషం. ఈ పరిణామం తెలంగాణ ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లోనే కాకుండా, ఉన్నతాధికారుల్లోనూ విశ్వాసం పెరుగుతోంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ బలోపేతానికి ఇది మరో సానుకూల సంకేతంగా నిలుస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో పై ఉన్న అపోహలు తొలగి సామాన్య ప్రజలు మరింత ధైర్యంగా వైద్య సేవలను వినియోగించుకునే అవకాశం ఉందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆస్పత్రి సూపరింటెంట్ వీరారెడ్డి ఆర్ఎంఓ నవీనా వైద్య అధికారులు తదితరులు అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్‌కు ఐదు రోజులు సెలవులు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పత్తి మార్కెట్ కు వరుసగా అయిదు రోజుల పాటు సెలవులు ఉన్నాయని జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం ఒక ప్రకటనలో తెలిపారు 14.01.2026 బుధవారము భోగి పండుగ ప్రభుత్వ సెలవు15.01.2026 గురువారము సంక్రాంతి పండుగ ప్రభుత్వ సెలవు 16.01.2026 శుక్రవారము కనుమ పండుగ ప్రభుత్వ సెలవు 17.01.2026 శనివారం వారాంతపు మార్కెట్ యార్డుకు సెలవు 18.01.2026 ఆదివారము సాధారణ సెలవు ను ప్రకటించారు తిరిగి తేది. 19.01.2026. సోమవారము రోజున మార్కెట్ పున:ప్రారంభమగును.కావున ఫై విషయమును రైతు సోదరులు గమనించి తమ వ్యవసాయ ఉత్పత్తులను పైన తెలిపిన సెలవు రోజులలో తమ సరుకులను మార్కెట్ యార్డునకు తరలించవద్దని కోరారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీసులు సోమవారం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నగునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే నగునూరు గ్రామనికి చెందిన సూర అశోక్ అనునతడు ఎటువంటి అనుమతులు లేకుండా నగునూరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తన ట్రాక్టర్‌నందు కరీంనగర్ వైపుగా తరలిస్తుండగా నగునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది.ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య గన్నేరువరం**



గునుకుల కొండాపూర్ గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మన గ్రామ యువత, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి యువకులకు క్రికెట్ పోటీలు ప్రారంభించడం జరిగింది.క్రికెట్ ఆర్గనైజర్ ఎన్ రాజు ఉపసర్పంచ్ గ్రామ కార్యదర్శి రాజేష్ సభ్యులు చో క్కల లక్ష్మయ్య చోక్కల సంగీత శ్రీనివాస్ పరుశురాం బూట్ల శ్రీలత సంపత్ సుధగోని సాయి తేజ హనుమండ్ల యాదగిరి సొల్లు హరీష్ లింగంపల్లి రేణుక క్రాంతి కొరివి నాగమ్మ కొంకటి గణేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జ్యోతి నగర్‌లో ఉన్న విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్, అసెంబ్లీ కన్వీనర్ పెంట శ్రీనివాస్ తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పర్లపల్లిలో వివేకానందుని జయంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



భారతీయ ఆధ్యాత్మిక తాత్వికుడు స్వామి వివేకా నందుని 163వ జయంతి వేడుకలను పర్లపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించారు. బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా వివేకానం దుని చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,కార్యకర్తలు ఐల రాజశేఖర్,మాడిశెట్టి నరేష్, హరికృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక' క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్

**సూర్య ఎలిగేడు**




ఎలిగేడు మండలంలోని తహసి ల్దార్ కార్యాలయంలో సూర్య దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెం డర్‌ను సోమ వారం మండల తహసిల్దార్ యాకన్న ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ యాకన్న మాట్లాడుతూ, ప్రజలకు నిత్యం సమాచారం అందిం చడంలో దినపత్రికల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సూర్య దినపత్రిక ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజానికి సేవ చేస్తోందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దినపత్రిక మండల్ రిపోర్టర్ సతీష్,డిప్యూటీ తహసిల్దార్ గిరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన వెలిచాల రాజేందర్ రావు

### - కరీంనగర్‌లో ఘన స్వాగతానికి ఏర్పాట్లు

**సూర్య కరీంనగర్**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు సోమవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు రాజేందర్ రావును శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసి కార్పొరేషన్‌పై పార్టీ జెండా ఎగరవేయాలని సూచించారు. మంగళవారం తొలిసారిగా కరీంనగర్‌కు రానున్న రాజేందర్ రావుకు అల్గునూరు చౌరస్తా నుంచి డీసీసీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, ఘన స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## రోడ్డు భద్రతే లక్ష్యం... ప్రాణాల రక్షణే ముఖ్యం

### - ఎంవిఐ కంచి వేణు

**సూర్య, హుజురాబాద్**



జాతీయ రహదారి భద్రత మాసోత్సవంను పురస్కరించుకొని రోడ్డు భద్రత లక్ష్యంగా ప్రాణ రక్షణే ముఖ్యంగా అందరూ పని చేయాలని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

## శిశు మందిర్ విద్యార్థులతో స్వదేశీ సంకల్ప పరుగు

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా "స్వదేశీ సంకల్ప పరుగు" 2కే రన్‌ను నిర్వహించారు. పాఠశాల నుంచి కమాన్ వరకు జరిగిన ఈ పరుగును స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ముక్కా హరీష్ బాబు, పాఠశాల సమితి అధ్యక్షులు చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి కోల అన్నారెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వినియోగం ద్వారా దేశ ఆర్థిక బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భోగి మంటలు, భోగిపళ్ళ కార్యక్రమంతో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ క్రికెట్ ఛాంపియన్‌షిప్

### - విజేత ఇ-టెక్నో స్కూల్ కొత్తపల్లి

**సూర్య కరీంనగర్**

అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రెండు రోజులపాటు నిర్వహించిన అల్ఫోర్స్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఉత్సాహంగా ముగిసింది. ఈ పోటీల్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ కొత్తపల్లి జట్టు విజేతగా నిలిచింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని నైపుణ్యం సాధించాలని, తల్లిదండ్రులు పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యువతకు, యువ శక్తికి స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, వీణవంక**

నూరు మంది యువకులను నాకు ఇవ్వండి.... ఈ దేశముఖ చిత్రాన్ని మార్చి వేస్తానని నినాదించిన యోధుడు, యువతకు, యువశక్తికి స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి కొనియాడారు. వీణవంక మండల బిజెపి అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం బేతిగల్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బేతిగల్ లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద జయంతి



సందర్భంగా భారతీయులందరికి, ముఖ్యంగా యువతకు జాతీయ యువజన దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఆ మహనీయుడుని స్మరించుకుంటూ, ఆయన జయంతిని దేశమంతా జరుపుకునే యువకుల పండుగ జాతీయ యువజన దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చొప్పరి సారమ్మ - సారయ్య, ఉప సర్పంచ్ మహేష్, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ముత్యాల రవీందర్, కొండల్ రెడ్డి, బాలసాని సంపత్, రాజేశ్వర రావు, నారాయణపురం మల్లేష్, రాజు, వెంకటేష్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

**- అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో....**

వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, 9వ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, ఫౌండేషన్ సభ్యులు గంధం సుమన్, దూలం నరేష్, మోరే మహేష్, రాయనవేని సమ్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల యాదగిరికి రాష్ట్ర స్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మండల యాదగిరి కి ఇంటర్నేషనల్ గ్లోబల్ ఈవెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం లభించింది. మండల యాదగిరి జర్నలిస్టుగా 30 సంవత్సరాలుగా సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించిన మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఎంపిక చేయగా ఇటీవల హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కదరి వెంకట రమణ రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త, మానవ విలువల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు, ప్రజా కవి నాగుల సత్యం గౌడ్, డాక్టర్ శివ, నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీ రామ్, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత యాదగిరి మాట్లాడుతూ... పత్రికా రంగానికి, సమాజానికి తాను చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషదాయకము అని, తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. యాదగిరికి అవార్డు రావడం పట్ల హుజురాబాద్ ప్రాంత జర్నలిస్టులు ఆంజనేయస్వామి, సుధాకర్ రెడ్డి, రవీందర్ గౌడ్, కిరణ్ కుమార్, సురేష్ బాబు, నరేందర్, ధర్మారెడ్డి, హర్షవర్ధన్, మహేష్, మక్సూద్, సాయి కృష్ణ, రాజేందర్ లతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్త చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.

**- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలో, ఉచిత వైద్య శిబిరానికి విశేశా స్పందన,బొమ్మనపల్లి చిగురు మామిడి ,గ్రామాలలో రాష్ట్ర మంత్రి, పొన్నం ప్రభాకర్ ఆదేశాల అనుసారం, సర్పంచ్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని , గ్రామపంచాయతీ ఆవరణలో,నిర్వహించిన చిగురుమామిడి వైద్యాధికారులు, ప్రజలకు ఉచితంగా రక్త పరీక్ష మూత్ర పరీక్షలు చేసి , వారికి సరియైన మందులు ఇవ్వడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు. టీబి ఉన్నవాళ్లు అధైర్యపడవద్దని వాటికి ప్రభుత్వా ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇవ్వబడునని తెలిపారు. అందుబాటులో మందులు లేకుంటే చిగురుమామిడి ప్రభుత్వాసుపత్రికి పంపిస్తున్నామని, ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని అన్నారు. 159 మంది కి, వైద్య పరీక్షలు చేసిన మన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ,కొశీక్కట.మౌనిక, అకవరం భవాని శివప్రసాద్, ఉపసర్పంచ్ విజయలక్ష్మిరాజు, ఏ ఎన్ ఎం లు ధనలక్ష్మి,స్వరూప రాణి, దేవేందర్ రెడ్డి,వైద్య అధికారులు, లక్ష్మీ ప్రసన్న, గిరిజ శ్రీ, హెల్త్ సూపర్వైజర్ హేమలత, టీబి కోఆర్డినేటర్ పారిజాతం, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, స్వరూప,పద్మ, హెల్త్ అసిస్టెంట్ రమేష్, లింక్ వర్కర్ మమత, సూపర్వైజర్ లక్ష్మణ్,వార్డ్ మెంబర్స్ , అశా వర్కర్లు, ప్రజా ప్రతినిధులు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు.

**- విజేతలకు బహుమతులను అందజేసిన సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి.**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను పెద్ద ఎత్తున సంక్రాంతి పండుగ పర్వదినాన నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను చాటారు.తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు తగ్గట్టుగా ముగ్గులు వేసి పలువురిని ఆకట్టుకున్నారు.ఈ ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ప్రారంభించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్,గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,వార్డు మెంబర్లు నల్లాల మధుసూదన్ రెడ్డి,జెట్టి సంపత్,జీల స్రవంతి, నాగెల్లి కళావతి,ఆది శ్రీకాంత్, చందబోయిన శ్రీలత,మందా లక్ష్మణ్,గ్రామ ప్రజలు,మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పోటిల్లో పాల్గొన్న వారికి గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రాబోవు ఎన్నికల్లో విజయం బిజెపి దే.

**- బిజెపి జిల్లా నాయకులు. గుజ్జ శ్రీనివాస్.**

**సూర్య. ఇల్లంతకుంట**



రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన ప్రజల మనస్సు లో బిజెపి పార్టీ వుందని,విజయం సాధిస్తుందని బిజెపి జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బూత్ నిర్మాణ్ అభియాన్ మండల కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ భాజపా పార్టీ గ్రామ గ్రామాన,పల్లెల, నలుమూలల విస్తరించి ప్రజల మనసులో బిజెపి పార్టీ బలంగా నిలిచిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా భూత్ అధ్యక్షులు , శక్తి కేంద్రం ఇంచార్జి లు, ఎంపిటిసి ప్రబారీలు,మండల అధ్యక్షులు అందరూ పార్టీ కోసం సమయం ఇచ్చి పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఎప్పటికి అప్పుడు వివాట్ రించాలని సూచించారు.రాబోయే మండల పరిషత్ , అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలుపొందే విధంగా కార్యకర్త నుంచి పై స్థాయి కార్యకర్త వరకు అందరు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బత్తిని స్వామి, సీనియర్ నాయకులు రోడ్ల మధుసూదన్, మేకల మల్లేశం, అమ్ముల అశోక్, మామిడి హరీష్, కొలనూరు ముత్తవ్వ, మండల నాయకులు గుంటి మహేష్, బూతు అధ్యక్షులు, ఎంపీటీసీ ప్రభారీలు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు,వార్డు సభ్యులు, జిల్లా స్థాయి కార్యకర్తలు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వివేకానందుని ఆశయాలు నేటి యువతకు ఆదర్శనీయం.

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల**

వివేకానందుని సూక్తులు ఆశయాలు నేటి యువతకు ఆదర్శనీయమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రం లోని వివేకానంద మినీ స్టేడియంలో స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం సిఎం కప్ ఎడిషన్ 2 కార్యక్రమ టార్చ్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత కు విద్య తో పాటు క్రీడలు అవసరం అని స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనీ,తల్లి దండ్రులు గురువులు విద్యార్థులను విద్య తో పాటు ఇతర ఆటలు ,సాంకేతికత,అవకాశాలపై దృష్టి పెట్టించి తీర్చిదిద్దాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఓ శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, డి వై ఎస్ ఓ రవి, ముస్కు ఎల్లారెడ్డి, చెట్పల్లి సుధాకర్, చుక్క నవీన్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.




## సుల్తానాబాద్‌లో సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

**సూర్య - సుల్తానాబాద్**



పెద్దపల్లి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అక్కపాక సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంఈఓ రాజయ్య,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముస్త్యాల రవీందర్, అమీర్ శెట్టి తిరుపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణలు క్రీడాజ్యోతిని ప్రారంభించి స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి జూనియర్ కళాశాల మైదానం వరకు ర్యాలీగా వెళ్లారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ, పట్టణ స్థాయిలోని క్రీడాకారులకు వేదికగా నిలుస్తాయని తెలిపారు. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించుకోవాలని సూచించారు. సీఎం కప్ ద్వారా దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో సీనియర్ క్రీడాకారులు గుణపతి, అమీర్ శెట్టి రాజలింగం, అబ్బయ్య గౌడ్, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,పేట కార్యదర్శి దాసరి రమేష్, గెల్లు మధుకర్, ఆలేటి సంపత్, వెంకటేష్, ప్రణయ్, సత్యం, శివ, ఎల్లె రాజు అజ్జుతో పాటు పలువురు క్రీడాకారులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

**- బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ జీవితం సముద్రంలా ప్రశాంతతతో పాటు అనేక కల్లోలాలను కూడా ఎదుర్కొంటుందని, ఆ సవాళ్లను దాటి లక్ష్యాన్ని సాధించినప్పుడే నిజమైన ఆనందం లభిస్తుందని స్వామి వివేకానంద పేర్కొన్నారని వక్తలు తెలిపారు. 'లేవండి, మేల్కోండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి' అంటూ యువతను ఆయన స్ఫూర్తి నింపినట్లు గుర్తు చేశారు. నేటి తరం యువత సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం కలిగి ఉందని అభిప్రాయపడ్డారు. లక్ష్య సాధనకు అవసరమైనది కేవలం సంకల్ప బలమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, గద్దపాక ఉప సర్పంచ్ జంగ జైపాల్, నాయకులు కోహెడ అశోక్ యాదవ్, దాసారపు నరేందర్, కనకం సాగర్, బిజిలి సారయ్య, వడ్లకొండ రాజేందర్, బొజ్జ కుమార్, తనుకు శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత వివేకానందుని బాటలో నడవాలి

## - ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్:**

భారతజాతి ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఉన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని, ఆయన బాటలో నేటి యువత నడవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్ లో గల వివేకానంద విగ్రహం వద్ద, లైబ్రరీలో చిత్రపటానికి పూలమాలలు వేసి బిసి ఆజాది ఫెడరేషన్, ఏబివిపి, విద్యావంతులు వేర్వేరుగా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతిని,



సాంప్రదాయాలను ఉన్నత శిఖరాలకు ఉండే విధంగా తీర్చిదిద్దిన మేధావి వివేకానందుడని, ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, సబ్బని రాజేందర్, శ్రీనివాస్, జీవన్, ఆర్. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

- ఏబివిపిలో... రాష్ట్ర ఎస్ఎఫ్ఐకో కన్వీనర్ గోస్కుల అజయ్, నగర సంయుక్త కార్యదర్శి సిద్ధు, రాం చరణ్, అఖిల్, రతుల్ భార్గవ్ అబ్బో, మారుతి, విజయ్ లు పాల్గొన్నారు.
- లైబ్రరీలో... తిరునగరి రమేష్, జగదీశ్వర్, సూర్యనారాయణ, వెంకట సత్యనారాయణ శేఖర్, మునీందర్, శ్రీనివాస్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సింగిల్ విండో అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక:**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గంగాడి తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలను మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ తిరుపతి రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను నిర్వహించుకోవాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్, మధుకర్ రెడ్డి, జగన్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## యువతకి స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద..

### - జాతీయ యువజన అవార్డు గ్రహీతలు

### - రెండ్ల కళింగ శేఖర్ అలువాల విష్ణు..

**సూర్య, రామడుగు**



స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని జాతీయ యువజన అవార్డు గ్రహీతలు రెండ్ల కళింగ శేఖర్ అలువాల విష్ణులు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రామడుగు మండలంలోని వేదిర గ్రామ పంచాయతీ పరిధిలోని వేదిర ఎక్స్ రోడ్డు స్వామి వివేకానంద చౌరస్తా వద్ద గల స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జాతీయ యువజన అవార్డు గ్రహీత అవార్డు అలువాల విష్ణు ఆధ్వర్యంలో మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులను అధికారులుయువజన సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. అనంతరంనూతనంగా గెలిచిన యువజన సంఘాల ప్రతినిధులను చేనేత చాలువ మొక్కను అందజేసి జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ శ్రావణ్ కుమార్ సర్పంచులు శనిగరపు అంజన్ కుమార్ మోడీ రవిమేకల మల్లీశ్వరి ప్రభాకర్ యాదవ్ రెండ్ల శ్రీనివాస్ ఉప సర్పంచ్లు దుద్యాల రాజిరెడ్డి కటకం మనీష్ యువజన సంఘాల సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అమీరశెట్టి భూమిరెడ్డి ఎన్.ఎస్.ఎస్. జాతీయ ఇందిరా గాంధీ అవార్డు గ్రహీత రెండ్ల శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల ప్రతినిధులు జవ్వాజి హరీష్, బొమ్మరి వేణి తిరుపతి, శనిగరపు అర్జున్ కుమార్, లేఖ రాజు, అలువాల శంకర్, నాగుల రాజశేఖర్, పోచంపల్లి నరేష్, కొడిమ్యాల రాజేశం, అంబటి వినోద్, జవ్వాజి అజయ్, రెండ్ల అంజి, నేరెళ్ల మారుతి, పర్లపల్లి రాజు, నిట్టు బీరయ్య, మహేష్, అశోక్ రెడ్డి,కిరణ్ తేజా, రేణికుంట బాపురాజు, మచ్చ రమేష్, మహేష్, అంజన్ కుమార్, స్వామి , శ్రీనివాస్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది.

### - ఇల్లంతకుంట ఎస్ ఐ సిరిసిల్ల అశోక్.

**సూర్య,ఇల్లంతకుంట.**



క్రీడాలతో మానసిక ఉల్లాసం పెంపొందుతూ, స్నేహాభావం, క్రమశిక్షణ కు దోహదపడుతాయని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. సోమవారం మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో కింగ్స్ లెవన్ పిఎల్పి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య, ఎస్సై సిరిసిల్ల అశోక్ లచే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని,క్రీడల్లో క్రమశిక్షణగా ప్రవర్తించి అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఆరోగ్యం స్నేహాభావం క్రమశిక్షణకి దోహదపడ్డాయని క్రీడాకారులకు సూచించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజ మని,క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు.యువత చెడు వ్యాసనాలకు దూరంగా వుండాలని కోరారు. సీనియర్ క్రీడాకారులను ఆటలో పాల్గొనేల ప్రోత్సహించాలని, ప్రతిభ గల క్రీడా కారులకు కొదవలేదని, క్రీడా పోటీల ఏర్పాటు వలన గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యత బయటకు వస్తుందని,తద్వారా ఉపాధికి బాటలు మార్గాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్,ఉప సర్పంచ్ ఎలవేని రమేష్, వార్డు సభ్యులు,నాయకులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి, ఎర్ర కుమార్, మాతిరెడ్డి కిరణ్ రెడ్డి, మిసరగాండ్ల అనిల్, కదేర కర్ణాకర్ రెడ్డి, రేగుల భిక్షపతి, కదెర రాజు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 జీఎంకు టిబిజికెఎస్ నాయకుల ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీకాలనీ లోని జీఎం కార్యాలయంలో ఆర్జీ-3 డివిజన్ కు నూతనంగా జనరల్ మేనేజర్ గా వచ్చి బాధ్యతలు స్వీకరించిన సుంకర మధుసూదన్ ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య నేతృత్వంలో సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ, ఓసీపీ-1, ఓసీపీ-2, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్, సిహెచ్ పి పిట్ కమిటీల సభ్యులు బోకేలు అందించి ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిఎం సుంకర మధుసూదన్ మాట్లాడుతూ ఈ డివిజన్ లో కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడమే కాకుండా అధిక ఉత్పత్తికి సైతం సమన్వయంతో కలిసికట్టుగా ముందుకు సాగుదామన్నారు. దీనికి బాధ్యతాయుతమైన కార్మిక సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పూర్తి సహకారం అందించాలని కోరారు. నాణ్యతతో కూడిన బొగ్గును వెలికితీయడం తో పాటు కార్మిక సంక్షేమానికి సైతం పెద్దపీట వేసే విధంగా తగు చర్యలు ఉంటాయన్నారు. కాలనీలలో, క్వార్టర్లలో ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు ఉద్యోగుల సమస్యలను సైతం వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యూనియన్ నాయకులు స్వాగతం తెలుపుతూ సత్కరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. టిబిజికెఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ ప్రస్తుత గుర్తింపు సంఘానికి ముందు పది సంవత్సరాలు గుర్తింపు సంఘంగా అనుభవం కలిగి కంపెనీ పురోభివృద్ధికి మరియు కార్మిక సంక్షేమానికి అనునిత్యం కృషిచేసిన సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇకముందు కూడా బాధ్యతతో పని చేస్తూ కార్మికుల సమస్యలను తెలియజేస్తామన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు కార్మికులపై ఒత్తిడి లేకుండా రక్షణతో కూడిన పని విధానాలను టీబీజీకేఎస్ స్వాగతిస్తుందని వివరించారు. గనులలో మరియు నివాస ప్రాంతాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బాధ్యతాయుతమైన సంఘంగా మీకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగళి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్, రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, ఈసంపల్లి రమేష్, గట్టు శ్రీనివాస్, ఓసి ఫీట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, గిటుకు శ్రీనివాస్, బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీలు చిప్ప సురేష్, భోగం పూర్ణాకర్, ఓసి అసిస్టెంట్ పెట్ సెక్రటరీలు వీరగోని సంతోష్ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు టి ప్రవీణ్, సుద్దాల తిరుపతి, కుమ్మరి కుంట వెంకటేశం, మోసం రమేష్, అంబటి చిరంజీవి, పూజారి కిరణ్, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక రాజయ్య, పిట్టల సదయ్య, జగ్గాని యశ్వంత్, సందీప్ రెడ్డి, ఎం శ్రీనివాస్, గరిమిళ్ళ రవీందర్, తదితరులు పాల్గొన్నారు

## నూతన సర్పంచ్,ఉపసర్పంచ్‌లను సన్మానించిన వివోఏలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్‌లను విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు(వివోఏ) శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేఘమాల, శైలజ, సుమలత, సంధ్య, సరిత, భాగ్య, స్వప్న, శ్రీహర్షిత, తదితరులు పాల్గొన్నారు.



## అడ్రియాల గనిలో ఎస్.ఎల్.పి పదోన్నతి పత్రాలు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఎస్.ఎల్.పి పదోన్నతి పత్రాలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏస్టోటు జిఎం బండి సత్యనారాయణ, మేనేజర్ హస్తి పెంచలయ్య పత్రాలు అందచేసి వారికి అభినందనలు తెలిపారు. పదోన్నతి పొందిన వారందరు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురాం, వకీల్ పల్లె ప్రాజెక్ట్ ఆఫీసర్ నెహ్రూ, వెల్ఫేర్ ఆఫీసర్ అదే మధు, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి ఇప్ప గంగాధర్,ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ మందల. కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు నాణ్యత తగ్గకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలి

### - రీజియన్ క్వాలిటీ జీఎం సుజాయ్ మజుందార్

**సూర్య, సెంటినరీ కాలనీ**




బొగ్గు నాణ్యత తగ్గకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం సుజాయ్ మజుందార్ అన్నారు. సింగరేణి సంస్థ రామగుండం-2 ఏరియాలోని వకీల్ పల్లి గనిని క్వాలిటీ జీఎం సుజాయ్ మజుందార్ సోమవారం సందర్శించి బొగ్గు నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు నాణ్యత తగ్గకుండా తగు జాగ్రత్తలను తీసుకొని వినియోగదారుని మన్ననలు పొందాలన్నారు. ఆర్జీ-2 ఈ సంవత్సరం నాణ్యత వారోత్సవాల్లో రెండవ స్థానం సాధించిందని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నాణ్యతలో మొదటి స్థానం సంపాదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ డిజీఎం సుభాష్, గని ఏజెంట్ నెహ్రూ, సూపరింటెండెంట్ ఆఫ్ మైన్స్ రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నాం స్వచ్ఛంద సేవ సంస్థ నూతన కార్యవర్గం ...

**సూర్య, వీర్లపల్లి**



వీర్లపల్లి మండలం మేమున్నాం స్వచ్ఛంద సేవ సంస్థ నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా బోయిని నర్సయ్య, అధ్యక్షులుగా పొన్నం దేవ రాజు, ఉపాధ్యక్షులుగా మాలోతు మోహన్, భూక్యా మోహన్,ప్రధాన కార్యదర్శి పర్శాల పర్శ రాములు, కోశాధికారి గుగులోతు బాబు, సభ్యులు భూక్యా గజన్, తౌటు రాజు, మాలోతు మదన్, మద్దనవేణి శ్రీనివాస్, పతారీ పద్మయ్య, గుర్రపు ప్రతాప్ లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాసవి దేవాలయానికి రూ.10 వేలు విరాళం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి సోమవారం మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ రూ.10వేలు విరాళంగా అందించారు. ఆర్జీ-3 లో ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టు నిర్వహిస్తున్న మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ ను ఇటీవల దేవాలయం సభ్యులు కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించగలరని కోరగా రూ.10 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ రావికంటి గుండయ్య, వైస్ చైర్మన్ గుండ శంకరయ్య, గుండ శంకరయ్య, మాజీ చైర్మన్ దొంతుల సురేష్, కేశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో యువశక్తి అవార్డుల ప్రధానోత్సవం

**- మనిషికి అద్భుతమైన శక్తి అతని ఆత్మ, సంకల్పం, సేవా గుణంలోనే దాగి ఉంది**

**- ఆ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు**

**సూర్య-గోదావరిఖని:** రామగుండం రిక్రియేషన్ క్లబ్ వారు మొట్టమొదటిసారిగా యువ శక్తిని ప్రోత్సహించేందుకు స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని 20 మంది యువతకు యువశక్తి అవార్డులను ప్రధానం చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని రెయిన్ బో స్కూల్ ఆవరణలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న యువతను సన్మానించి, సత్కరించి నగదు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు పాల్గొని మాట్లాడుతూ మనిషికి అద్భుతమైన శక్తి అతని ఆత్మలో, సంకల్పంలో, సేవా గుణంలో ఉందని స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఇంద్రియాలపై నియంత్రణ, మానసిక శిక్షణ, నిస్వార్థ సేవ ద్వారా మనిషిలో దాగి ఉన్న శక్తిని జాగృతం చేసుకోవచ్చని ఇది వ్యక్తిత్వాన్ని నిర్మించి, సమాజానికి ఉపయోగపడే



గొప్ప లక్షణాలను పెంపొందిస్తుందని చెప్పుకొచ్చారు. స్వామి వివేకానంద బోధనలు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మానవతావాదానికి ప్రాధాన్యతనిస్తాయని, మనసును ఇంద్రియాల వైపు వెళ్లకుండా అదుపు చేసి, లోపలికి మళ్లించడం ద్వారా అద్భుతమైన శక్తిని పొందవచ్చని, ఇది నిజమైన వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది అని చెప్పుకొచ్చారు. నేటి యువత నిరాశను వీడి, సంపూర్ణ విశ్వాసంతో ముందుకు సాగాలని, పవిత్ర ఆలోచనలతో చెడు అలవాట్లను జయించవచ్చని తెలిపారు. నిన్ను నువ్వు జయిస్తే.. విశ్వం నీ స్వాధీనం అవుతుంది అనే విషయాన్ని స్వామి వివేకానంద బోధించారని ఆ దిశగా యువత ముందుకు వెళ్లాలని అమరేందర్ రావు కోరారు. జాతీయస్థాయి షూటింగ్ లో రాణిస్తున్న షూటర్ ఎలగందుల సాయి ప్రణవి తోపాటు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహమ్మద్ మక్బూల్ హుస్సేన్, రాహుల్, పాల్సన్ రాజ్, మహేశ్వరి, గుణశ్రీ, భువనేశ్వరి, వైశాలి తో పాటు మొత్తం 20 మంది యువత ను సన్మానించి సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ పుప్పాల విక్రమసింహారావు, జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రముఖ పాత్రికేయులు నిట్టూరి జీవన్ బాబు, కల్చరల్ సెక్రెటరీ చందుపట్ల తిరుపతిరెడ్డి, రెయిన్ బో స్కూల్ అధినేత పిఎస్.అమరేందర్, క్లబ్ సభ్యులు చింతల రాజిరెడ్డి, ఈద జగన్ మోహన్ రెడ్డి, కొమురవెల్లి సుధాకర్, మారుపాక రాజేంద్రకుమార్, సిహెచ్.తిరుపతి, కొల్లూరి శ్రీనివాస్, జి.నాగేశ్వరరావు తదితరులతో పాటు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం లో సోమవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, సంస్థ వ్యవస్థాపకుడు మల్లారపు అరుణ్ కుమార్, జంగపల్లి రాజేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బి.ఆర్.ఎస్. మండల కన్వీనర్ తాటికొండ శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడప కృష్ణమూర్తి, బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, ఇరుగురాల పోశం, జంగపల్లి అజయ్, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, నాయకులు అనవేన లక్ష్మి రాజాం, జంగపల్లి పెద్ద శ్రీనివాస్, జంగపల్లి సతీష్,కొమ్ము శ్రీనివాస్, చిప్పకుర్తి సతీష్, వార్డు మెంబర్లు మెరుగు కుమార్, గుంజపడుగు నవీన్, పంజా సాయిరాం, తూటి రాజ్ కుమార్, పచ్చునూరి రాజు తో పాటు మల్యాల కుమార్,జుల నాగరాజు, మల్యాల మహేష్, కంపెల్లి స్వరాజ్, జంగపల్లి చిన్న శ్రీనివాస్,మోర ప్రశాంత్, కమ్మగోని అనిల్, జంగపల్లి సారయ్య, రణవేన రమేష్,టెక్కమ్ మహేష్, గన్నెవరపు నర్సన్న, సాగర్ల నరేష్ కుమార్, జంగపల్లి రవి, ఈదునూరి నాగరాజు,తుండ్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులు సరిచేయండి.

**- కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల**



మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్ట్ ల లో ఓటర్ల నమోదులో పలు అంశాలలో తప్పుగా నమోదు అయ్యాయని వాటిని సరి చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఏం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జరుగబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పలు వార్డులలో ఓటరు లిస్టులలో వేరే వార్డు, గ్రామాల వారి పేర్లు నమోదు అయ్యాయని దృష్టికి వచ్చింది అని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులతో పరిశీలించి సరి చేయాలని కలెక్టర్ ని కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

## కుటుంబ సభ్యుల సాహసోపేత నిర్ణయం తో ఇద్దరు అంధులకు చూపు

**-మరణానంతరం కూడా వెలుగులు నింపిన బత్తుల వినయ్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఘటన సెంటినరీ కాలనీలో చోటు చేసుకుంది. సెంటినరీ కాలనీకి చెందిన బత్తుల వినయ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందగా, తమ అపారమైన దుఃఖాన్ని పక్కనపెట్టి ఆయన కుటుంబ సభ్యులు తీసుకున్న నేత్రదాన నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. బత్తుల వినయ్ కుమార్ మరణానంతరం కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉన్నత భావనతో తల్లి రాధమ్మ, అన్నయ్యలు శేఖర్, విద్యాసాగర్ కలిసి నేత్రదానం చేయాలని నిర్ణయించారు. వారి నిర్ణయం మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డిని సంప్రదించగా, ఆయన సదాశయ ఫౌండేషన్‌ను సంప్రదించి అన్ని ఏర్పాట్లు చేయించారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలను విజయవంతంగా సేకరించగా ఈ సేవ ద్వారా ఇద్దరు అంధులకు తిరిగి చూపు ప్రసాదించే అవకాశం లభించింది. తమ కుమారుడిని కోల్పోయిన విషాదంలోనూ, ఇతర కుటుంబాల్లో ఆనందం నింపాలన్న వారి మనోధైర్యం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న బత్తుల వినయ్ కుమార్ కుటుంబ సభ్యులను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ప్రతినిధులు, సదాశయ ఫౌండేషన్ సభ్యులు హృదయపూర్వకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. నేత్రదానం వంటి సేవలు సమాజంలో మరింత విస్తరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, వార్డు సభ్యురాలు రమ, కుటుంబ బంధుమిత్రులు పాల్గొని కుటుంబ సభ్యుల ధైర్యాన్ని, మానవతా భావాన్ని కొనియాడారు.

## చల్లూరులో మేకల దొంగతనం

**- బాధితురాలు రాజమ్మ కన్నీరు...**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గుర్తు తెలియని దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామానికి చెందిన రాజమ్మ అనే మహిళకు చెందిన నాలుగు మేకలను దొంగలు ఎత్తుకెళ్లారు. దొంగలించిన మేకల విలువ సుమారు 30 వేల రూపాయల వరకు ఉంటుందని బాధితురాలు తెలిపారు. తన జీవనాధారమైన మేకలను దొంగలించారని రాజమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య జమ్మికుంట**



స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు, అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించింది. చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు అని కొనియాడారు, ఈకార్యక్రమంలో దొంతుల రాజ్ కుమార్, కైలాసకోటి గణేష్, పాకాల రవిందర్, శశికళ, మోతె స్వామి, స్వరూప, నిరుపారాణి, కేస స్వరూప, రావుల శ్రీను, కొడ్లె నగేష్, బల్సుకూరి రాజేష్, తూడి రవిచందర్, మోడెం రాజు, కొమ్ము అశోక్, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరం రవి, శ్రీవర్తి అఖిల్, ఉడుగుల మహేందర్, అప్పాల రవిందర్, యాంసాని సమ్మయ్య, గట్టు రాకేష్, వీనవంక శివ, మేరుపూరి రాజు, పోడేటి అనిల్, బొజ్జ శరత్, పసునూటి శివ, దార కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గుడేటి రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య,రాయికల్**



గుడేటి రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షులుగా నల్ల బుచ్చి రెడ్డి,ఉపాధ్యక్షులు గా కుంట రమేష్ రెడ్డి,నిమ్మల వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కాటిపెల్లి రామ్ రెడ్డి, కోశాధికారి గా గడ్డం దీపక్ రెడ్డి లను కార్యవర్గ సభ్యులుగా గడ్డం రాజా రెడ్డి,ఏనుగు ముత్యం రెడ్డి,బద్దం రాజేశ్వర్ రెడ్డి,గౌరవ సలహాదారులుగా ఏలేటి నర్సింహ రెడ్డి లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.సంఘ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందిస్తామని కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి ప్రీమియర్ లీగ్ 5 టోర్నమెంట్ లో పాల్గొంటున్న 6 టీమ్స్ కు చెందిన క్రీడాకారులకు అశ్విని హాస్పిటల్, ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో డాక్టర్ అభినయ్ సోమవారం టీ షర్టులు పంపిణీ చేశారు.యువతకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని, అవి శారీరకంగా దృఢంగా ఉండటానికి దోహదపడతాయని ఈ సందర్భంగా తెలిపారు. క్రీడాకారులు అశ్విని హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జ్యోత్స్న అరుణ్ కుమార్, దేవరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**సూర్య ఎండపల్లి**



మండల పరిధిలోని పడకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్, బెడ్డల ప్రవీణ్ ఆధ్వర్యంలో,నర్సరీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నర్సరీ తో మన గ్రామం పచ్చదనంగా మారనుందని, పల్లెలు పరిశుభ్రంగా ఉంటే ఆ పల్లెలో నీ ప్రజలు ఆరోగ్యం సుభిక్షంగా ఉంటారనీ, గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని నిర్వహించినట్లు నర్సరీ పనులు ప్రారంభించామని తెలిపారు,ఈ కార్యక్రమం లో,గ్రామ పంచాయతీ కార్యదర్శి కొప్పు విజయ్ ఉపాధి హామీ సహాయకులు అశోక్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## శంకరపట్నం డిప్యూటి తహశీల్దార్ గా ఎండి ఖాదిర్

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ గా ఎండి ఖాదిర్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా కరీంనగర్ సివిల్ సప్లై కార్యాలయం నుంచి ఆయనను శంకరపట్నం కి నియమించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం కార్యాలయ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. ప్రభుత్వ విధులను, నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎండి ఖాదిర్‌కు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

**- స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య, కోనరావుపేట**

శ్రీ గోదా రంగనాథ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కోనరావుపేట మండలం కొండాపూర్ లో శ్రీ గోదా రంగనాథ స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం వేదమంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వామివారి కృపతో ప్రజలంతా పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అనంతరం కనగర్తి గ్రామంలో యంగ్ పవర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్



పోటీలను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడలతోనే శారీరక , మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు.

**- పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది.**

పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు చింతకుంట ప్రేమల,శ్రీనివాసులు నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసుకుని ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని పొందాలన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జిన్న అనూష-అనిల్, స్వామిదాస్, వంకాయల గౌతమి,అప్పాల నాగభూషణం,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి,నాయకులు చేపూరి గంగాధర్,రాజిరెడ్డి, నందు గౌడ్,సత్యం,ఉప్పుల గంగయ్య, బాధవేని బాలరాజు,అవురం సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహిళ నేతలకు టికెట్లు

**- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి**

**సూర్య, హుజూరాబాద్:**



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన మహిళా కాంగ్రెస్ పార్టీ నేతలకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజూరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు మహిళా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని అన్నారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఏ చర్యలు తీసుకోవాలో తెలియజేయాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎవరికి టికెట్ ఇచ్చినా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు విజయం దిశగా కష్ట పడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వయనాడ్ ఎంపి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్ల రాధ, బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, జిల్లా వైస్ ప్రెసిడెంట్ లావణ్య, స్వప్న, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకుని అరెస్ట్

**- డి.ఎస్పీ రఘు చందర్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకున్ని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. జగిత్యాల డిఎస్పి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని విజేత మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ యజమాని కాముని గంగాధర్ తమకు గల్ఫ్ లో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక్కొక్కరి దగ్గర లక్ష 40 వేల రూపాయలు వసూలు చేసి విసిట్ వీసా తో మమ్మల్ని మూడు రోజులు బొంబాయిలో ఉంచి అటు నుండి బెహరాన్ పంపించాడానీ పలువురు బాధితులు పిర్యాదు చేశ్శారు. అక్కడ ఒక గదిలో నిర్బంధించడాని అక్కడినుండి ఒక్కొక్కరం రెండు నుంచి మూడు లక్షల వరకు ఖర్చు చేసుకొని తిరిగి వచ్చాము అని గత నెల 13వ తేదీన ఆరెల్లి రవీందర్ అనే బాధితుడు ఫిర్యాదు చేయగా ఆయన ఫిర్యాదు మేరకు పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల విజేత మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ లో జగిత్యాల పట్టణ పోలీసులు దాడి చేసి 114 పాస్పోర్టులను స్వాధీనం చేసుకొని గంగాధర్ ను అరెస్టు చేయడం జరిగింది. కన్సల్టెన్సీ గంగాధర్ కు లీజు కు ఇచ్చిన యజమాని నవీన్ పై కూడా కేసు నమోదు చేశామని లైసెన్స్ రద్దు చేయాలని ఇమిగ్రేషన్ అధికారులను కోరడం జరుగుతుంది. చట్టవిరుద్ధంగా ఇతరుల పాస్పోర్టు తీసుకోవడం వారికి మళ్ళీ ఇవ్వక పోవటం నేరం అని డి.ఎస్.పి రఘు చందర్ తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాల పార్కింగ్ పేరిట టెండర్లు.

**సూర్య, సారంగాపూర్**


నోటీస్
గ్రామపంచాయతీ కార్యాలయం
కోనాపూర్
date:09/01/2026
విషయం: జాతర సందర్భంగా ఏర్పాటు చేయు సైకిల్ స్టాండ్ వేలంపాట గురించి.
కోనాపూర్ గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తేదీ 12/01/2026 ఉదయం10:00 గంటలకు గ్రామపంచాయతీ ఆవరణం నందు పైన తెలిపి విషయం గురించి వేలంపాటజరుగును. కావున ఇట్టి వేలంపాటలో పాలుగొనదలిచినవారు ఉదయం10:00గంటల వరకు హాజరు కాగలరు.
ఇట్లు
గ్రామపంచాయతీ కార్యదర్శి

సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో సోమవారం వాహనాల పార్కింగ్ పేరిట ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు నిర్వహించినట్లు తెలిసింది. వచ్చే నెలలో మహాశివరాత్రి జాతర సందర్భంగా వాహనాల పార్కింగ్ పేరిట పంచాయతీ కార్యదర్శి గ్రామంలోని ప్రధాన కూడలి ల వద్ద నోటీస్ అంటించి టెండర్లు నిర్వహించడం పట్ల భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వాలు అనుమతులు లేకుండా ఎలాంటి టెండర్లు నిర్వహించవద్దని కఠిన చట్టాలు అమలు చేస్తుంటే గ్రామస్థాయిలో చట్టాలను అమలు పరచడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలకు ఇలాంటి టెండర్లు నిదర్శనమని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నరేష్ వివరణ కోర గా గ్రామపంచాయతీ తీర్మానం మేరకు జాతర సందర్భంగా వాహనాల పార్కింగ్ కు టెండర్లు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపీడీవో సలీం ను వివరణ కోర గా టెండర్ల విషయమై తనకు ఎలాంటి సమాచారం అందలేదని అన్నారు. విచారణ జరుపుతానని అన్నారు. టెండర్లు గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహించరాదని అన్నారు. ఒకవేళ టెండర్లు నిర్వహించుకోవాలంటే ముందుగా గ్రామపంచాయతీ తీర్మానాన్ని ఎంపీడీవో కార్యాలయం పంపాలనీ అన్నారు. అనంతరం ఎంపీడీవో డిపిఓ కు అనుమతుల కోసం తీర్మానాన్ని పంపాలన్నారు. డిపిఓ నుండి టెండర్ల నిర్వహణకై అనుమతుల వచ్చిన తర్వాతనే గ్రామపంచాయతీ లలో టెండర్లు నిర్వహించుకోవచ్చుననీ ఎంపీడీవో సలీం వివరించారు.

## హుజురాబాద్ మున్సిపల్ ఓటర్లు 29,531

**సూర్య, హుజురాబాద్**



త్వరలో హుజురాబాద్ మున్సిపాలిటీకి జరగనున్న ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 29,531 అని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య తెలిపారు. సోమవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన హుజురాబాద్ మున్సిపాలిటీ 30 వార్డుల యొక్క తుది ఓటరు జాబితాను ఆయన విడుదల చేశారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో అత్యల్ప ఓట్లు వచ్చేసి 12వ వార్డు 813 ఓట్లు, అత్యధిక ఓటర్లు 23వ వార్డులో 1184 ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందాలు, జూదం పై పటిష్ట నిఘా

**- అసాంఘిక కార్యకలాపాలకు చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరిస్తాం**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో కోడి పందాలు, జూదం పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇతర చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు చెప్పారు. రామగుండం కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పేకాట, కోడిపందాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100అబశ్రీశ్రీకు సమాచారం అందించాలని ప్రజలను సీపీ కోరారు.

## కొదురుపాకలో ఘనంగా ముగ్గుల పోటీలు

**సూర్య, బోయినపల్లి..**

కొదురుపాక గ్రామ సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఉదయం నుంచి పోటీలు ముగిసే వరకు అత్యంత ఆహ్లాదకారంగా అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిధిలుగా పి.ఎచ్.సి డాక్టర్ రేణు ప్రియాంక, ఏఈఓ రవళి, ఏఎన్ఎం నాగలక్ష్మి పాల్గొని నలుగురు విజేతులని ఎంపిక చేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అన్నాళదాసు లక్ష్మీనారాయణ, బాలగోని శ్రీనివాస్, బాలగోని సమత, నాగుల కళ్యాణి, నాగుల వర్మ , బండి శ్రీను, నాగుల నాగరాజు, వంశీ, సట్ట తిరుపతి, కత్తెరాపాక మల్లయ్య, పర్శరాములు, సుద్దాల తిరుపతి, యువకులు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ రక్తదాన శిబిరం

**సూర్య, సిరిసిల్ల టౌన్**




స్వామి వివేకానంద 163జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో ప్రభుత్వ హాస్పిటల్ లో బ్లడ్ క్యాంప్ నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీవీపీ సిరిసిల్ల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమని భారతదేశంలో యువత స్వామి వివేకానంద బాటలో నడవాలని సామాజిక సేవలో ముందుండాలని పిలుపు నిచ్చారు. ఈ శిబిరంలో 25 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ హాస్టల్ స్కోప్ కన్వీనర్ భామండ్ల నందు,రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు,సిరిసిల్ల పట్టణ సెక్రెటరీ రుద్రవేణి ధనుష్,సిరిసిల్ల వైస్ ప్రెసిడెంట్ శివకుమార్, మహేష్,శ్రీకాంత్,గిరిధర్,శ్రావణ్,మందిర్ ఉమేష్,నితిన్, ప్రవీణ్,సాయి,భూమేష్ తదిపరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీకి ఎంపిడివో బద్రి శైలజారాణి స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఎంపిడివో బద్రి శైలజారాణి మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగా విభాగాల్లో ఉత్సాహంగా పోటీలు జరగనున్నాయి. ఎంపీడీవో సాధినేని ప్రియాంక మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు సీఎం కప్ అధికారిక వెబ్‌సైట్, మీ సేవ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఫోటో, ఆధార్ కార్డు, వయస్సు ధృవపత్రం అప్లోడ్ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ దేవరకొండ ఉమేష్, ఈసీ మౌనిక, సర్పంచ్ మహేష్, సెక్రటరీ లు ప్రేమలత, స్వప్న, సిఓ సత్యం,టిఎ అఖిల, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఓటర్ నమోదు ప్రక్రియకు శాస్త్రీయత లేదు

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో జగిత్యాల పట్టణ పరిధిలో 48 వార్డులు ఉండగా వాటిని 50 వార్డులుగా విభజించి ఓటర్ లిస్టు తయారు చేశారు. కానీ ఒక వార్డులో చిరునామా ఉంటే ఇంకొక వార్డులో ఓటర్ గా నమోదయి ఉన్నారు. దీనికి ఒక శాస్త్రీయత లేదు, దీనికి సంబంధించి మున్సిపల్ లో ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. కానీ పైనుండి సైట్ పనిచేయకపోవడం వలన మేము ఏం చేయలేమని మున్సిపల్ శాఖ అధికారులు అంటున్నారు. కేవలం జగిత్యాల లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి నెలకొంది ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. గత సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అనుకున్నంతగా సర్పంచ్ స్థానాలు రాలేదు. పట్టణ ఓటర్లు ఇంకా చైతన్యవంతులు ఏమాత్రం కూడా కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వరని ఈ విధంగా చేస్తున్నారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు వెనక్కి వెళ్తాయని సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు కూడా నిధుల కోసమే నిర్వహిస్తున్నారన్నారు. అధికారులు కూడా శాస్త్రీయబద్ధంగా వార్డుల వారి రిజర్వేషన్లు అమలు చేయాలి. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో జగిత్యాల రాయికలలో బిజెపి జెండా ఎగరడం ఖాయం అని ఆమె అన్నారు.

# ఐదవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష

**సూర్య, ఇల్లంతకుంట**



మండల ప్రజా సమస్యల పరిష్కారశీలో పట్టించుకోని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఇల్లంతకుంట మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం 5వ, రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్నటువంటి అనంతారం బ్రిడ్జి వెంటనే పూర్తి నిర్మాణం చేయాలని, అనంతారం, రహీంఖాన్ పేట నుండి వల్లంపట్ల, ఒగులాపూర్, వెల్జిపూర్, గూడెపుపల్లే గ్రామాల మీదుగా జిల్లా కేంద్రమైన రాజన్న సిరిసిల్ల కు వెళ్లే రోడ్డు పూర్తి గుంతల మయమై బస్‌లో ప్రయాణం చేయడానికి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ ప్రజల సమస్యలు పట్టించుకోని, ప్రజా ప్రభుత్వం ఏలా అవుతుందో ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 5 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మినీ స్టేడియం ఏర్పాటు చేయాలన్నారు. లేని యెడల ఆమరణ నిరాహార దీక్ష వెనకాడబోనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోహై కోర్ట్ న్యాయవాది తడ్కపల్లి సుష్మిత, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చల్ల నారాయణ, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు తడ్కపెల్లి భూమయ్య, ఏమ్మార్పిఏస్ రాష్ట్ర నాయకులు గుండ్రేడ్డి రాజు మాదిగ, బిఎస్పీ మండల అధ్యక్షులు మంకాల అమర్, జిల్లా నాయకులు ఏనుగుల లింగన్న, సీనియర్ నాయకులు ర్యాగటి దేవదాసు, న్యాత అశోక్, సిద్ధం కరుణాకర్, భూమల్ల ప్రశాంత్, భూత్కూరి వినోద్, భూమల్ల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# యువభారత శక్తి సామర్థ్యాలను సగర్వంగా చాటిచెప్పిన స్వామి వివేకానంద...

**సూర్య బోయినపల్లి**



స్వామి వివేకానంద గారి 163వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ నాయకత్వంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలతో నివాళులర్పించరూ. మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, యువభారత శక్తి సామర్థ్యాలను సగర్వంగా చాటిచెప్పిన స్వామి వివేకానంద. సనాతనధర్మంలో అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సాంస్కృతిక వారసత్వపు సారాంశాన్ని స్వీకరించి, ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందని స్వామి వివేకానంద బలంగా విశ్వసించారని తెలియజేశారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా...భారతీయ యువ శక్తికి ప్రతీక అయిన వివేకానందుల వారి వ్యక్తిత్వం, బోధనల స్ఫూర్తితో యువత వికసిత భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్, బోగోజి గంగాధర్ చారి, అనిల్, మహేష్, సాయికుమార్, ముసుకు విజయేందర్ రెడ్డి, ధర్మేంద్ర, మనోజ్, ఐలయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకనంద బోధనలు యువతకు ఆదర్శం

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రంలో, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఏర్పాటుచేసిన తాత్కాలిక గ్రంథలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో మాజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, తో పాటు, పలువురు సర్పంచ్ లు, యువజన సంఘాల నేతలు ,హాజరై ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో పలువురు సహకారంతో ప్రోత్సాహంతో ఏర్పాటుచేసిన గ్రంథలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎండపల్లి సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి, ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి కొమురయ్య, రాజారాంపల్లి సర్పంచ్ సంగ రమేష్ కొత్తపేట సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, సర్పంచ్ గోడిసెలపేట కందికట్ల అమృత రాజేష్ ఫ్యాక్స్ మాజీ ఛైర్మెన్ గూడ రాంరెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యాయులు కుమార స్వామి, విశ్రాంత ఉపాధ్యాయులు బంగారయ్య కుంట మల్లారెడ్డి, గడ్డం నంది రెడ్డి, స్వామి వివేకానంద యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలి

**సూర్య, రాయికల్**

జనవరి 12 స్వామి వివేకానంద 133వ జయంతిని పురస్కరించుకొని రాయికల్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయనని స్ఫూర్తిగా తీసుకొని దేశ యువత ముందుకు సాగాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు అల్లె నర్సయ్య, జిల్లా కార్యదర్శి శ్రీమతి సురతాని భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు మచ్చ నారాయణ, సామల సతీష్, సింగని సతీష్, తోకల శంకర్, బోగ రాము, ఆడెపు రాజీవ్, పుర్రె శ్రీధర్, సింగు నరేష్, వాసం నర్సయ్య, తోపారపు ఆశాలు, దాసరి సంతోష్, మచ్చ శంకర్, గడ్డం పెద్దమల్లయ్య, దూలూరి రెడ్డి, శ్రీగద్దె సుమన్, గడ్డం చిన్నమల్లయ్య, బైరి సంతోష్, దేవనపల్లి గణేష్, అశోక్, సోషల్ మీడియా కన్వీనర్ కట్కం కిషోర్. పాల్గొన్నారు.



# జనసేన పార్టీ బలోపేతంపై సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణలో రానున్న మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుంది అని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణా జనసేన పార్టీ అదినాయకత్వం ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి జనసేన పార్టీ కో ఆర్డినేషన్స్ కమిటి సభ్యులు మచ్చ సుధాకర్ ఇంచార్జి బెక్కశీ జనార్ధన్ అధ్యక్షతన జనసేన జగిత్యాల నియోజకవర్గం నాయకులతో సమావేశం నిర్వహించ్చారు. ఈ సందర్భంగా పోటీ సాధ్యా సాధ్యలు పార్టీ బలోపేతం పై చర్చించారు. ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విదంగా పార్టీ విధి విధానాలు సిద్ధాంతాలు తీసుకెళ్లేలా కృషి చేయాలనీ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జనసేన పార్టీ ఇంచార్జి బెక్కం జనార్దన్, జగిత్యాల పట్టణ కమిటీ అధ్యక్షులు చింత సుధీర్, పట్టణ సెక్రటరి గట్ల శ్రీకర్, ఠకూర్ కిరన్ సింగ్, రూరల్ మండలం అధ్యక్షులు బొల్లి రాము, సారంగాపూర్ మండలం జైపాల్, రాయికల్ మండలం సభ్యులు బత్తిని బాబు, అవినాష్, మహేష్, జగిత్యాల పట్టణ వీర మహిళలు విజయ, పావని, ప్రత్యుష, రజిని, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాలలోని స్వామి వివేకానంద స్టేడియంలోని జాతీయ యువజన దినోత్సవం పురస్క రించుకొని పిఆర్టి యు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వ ర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్వరం శతాబ్దం దాటిన నేటికీ ఆ మాటలు యువకుల హృదయంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ బాధ్యులు మహేష్, శ్రీనివాసరెడ్డి, రాజేష్, రాజగోపాల్, బొమ్మ కంటి శ్రీనివాస్, భూపాల్ రావు, రత్నాకర్ రావు, రాజేందర్ రావు, హరీష్, సిహెచ్ పి శ్రీనివాస్, దేవేందర్, శ్రీనివాస్, ఆత్మ చరణ్ రావు, అశోకరావు, వేణుగోపాల్, అనిల్ రావు, గంగారెడ్డి, విజయ్ పాల్గొన్నారు

# అలిశెట్టికి ఘన నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రముఖ కవి చిత్రకారుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి సోమవారం జగిత్యాల పట్ట ణంలోని స్థానిక అంగడి బజార్ వద్ద గల వారి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగా ధర్, జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ, ముద్దం రాము, మరిపెల్లి సాగర్, మేడిపల్లి పుష్ప రెడ్డి, గాదాసు రాజేందర్, భోగ రాజు కుమార్, దూరిశెట్టి మమత, సింగం పద్మ, చేన్నాడి మధురిమ, మామిడాల కవిత, కడార్ల లావణ్య, పిండేరు భాను ప్రియ, నక్క జీవన్, కొక్కుల ధర్మేందర్, కుక్కల శ్రీకాంత్, బిజెపి జగిత్యాల్ పట్టణ జిల్లా పదాధికారులు పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటలలో గెలుపు ఓటములు సాధారణం

**- వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులు**

**- ముఖ్య అతిథులుగా కొండాపూర్ సర్పంచ్ మార్క రాజు**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం,12 జనవరి 2026 వ రోజున ఉల్లంపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు, యువతకు మరియు విద్యార్థులకు సంక్రాంతి పండగా సందర్భంగా మన గ్రామ పంచాయితీ పాలక వర్గం ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రాథమిక పాఠశాల ఉల్లంపల్లి క్రీడా మైదానం లో ప్రారంభించడం జరిగింది.ఇట్టి వాలీబాల్ మెగా టోర్నమెంట్ జూనియర్ మరియు సినియర్ రెండు విభాగలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ని గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డ్ సభ్యులతో ప్రారంభించగా, చిగురుమామిడి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మార్క రాజకుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉత్తేజ పరచడమే కాకుండా జూనియర్ విభాగం లో గెలుపొందిన విన్నర్,



రన్నర్ టీం లకు ప్రోత్సాహం బహుమతి కింద 3500 రూపాయలను అందిస్తాం అని అన్నారు. అదేవిధంగా ఇట్టి కార్యక్రమంలో ఉల్లంపల్లి గ్రామ సామాజిక సేవకుడు సుధగోని శ్రీనివాస్ పాల్గొని సీనియర్ విభాగంలో గెలుపొందిన విజేతలకు 5000/- రూపాయల నగదు బహుమతి అందిస్తాము అన్నారు. ఉల్లంపల్లి గ్రామనికి చెందిన కానవేని జితేందర్ ఉప సర్పంచ్, రన్నర్ విజేతలకు 2000/- రూపాయలు నగదు బహుమతి అందిస్తామన్నారు.గ్రామ 9 వ వార్డ్ సభ్యులు కొత్త మధు,10వ వార్డు సభ్యులు కానవేణి రజినీకాంత్ గెలిచిన క్రీడాకారులకు వాలీబాల్ టోర్నమెంట్ కి కావాల్సిన క్రీడా సామాగ్రిని అందించడం తో పాటు, గెలిచిన క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేస్తామన్నారు.ఈ టోర్నమెంట్ మరో మూడు రోజులు జరుగుతుంది అని ఉల్లంపల్లి గ్రామ జూనియర్ సినియర్ విభాగం లో అందరూ పాల్గొనాలని గ్రామపంచాయతీ పాలకవర్గం సందేశం ఇచ్చారు.ఇట్టి కార్యక్రమం లో కార్యదర్శి జ్యోతి, వార్డ్ సభ్యులు కోల రజిత, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కానవేని శివకుమార్, కోల సంపత్, చెప్యాల రామకృష్ణ, కొలిపాక అజయ్, బుర్ర సంపత్ కుమార్, బుర్ర రమేష్, పత్తేం రాజు, కానవేని పవన్ కళ్యాణ్, పంప్ డ్రైవర్ బండారి వెంకటేశ్వర్లు, గడ్డం రమేష్, ఉల్లంపల్లి గ్రామ ప్రజలు, యువకులు, క్రీడాకారులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# ముస్కానిపేటలో పల్లె ప్రకృతివనం ధ్వంసం

**- పకృతి వనాన్ని నరికిన పాపం ఎవరిదీ - అధికారులకు తెలిసే జరిగిందా?**

**- చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపిటిసి డిమాండ్**

**సూర్య, ఇల్లంతకుంట. .**

మండలం లోని ముస్కానీపేట గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద హరితహారంలో భాగంగా సుమారు రూ.లు 10 లక్షలు ఖర్చు చేసి గత ప్రభుత్వం పట్టణాలను గ్రీన్ సిటీ, పల్లేకు హరితహారంలో మొక్కలను నాటి వృక్షాలు చేస్తే పకృతి వనంలో 100ల చెట్లను ఒక్కరోజులో నరికి విధ్వంసంచేసింది ఎవరూ?. అధికారులకు తెలిసే జరిగిందా,వారిపై చర్యలు తీసుకోవాలని ముస్కానీపేట మాజీ ఎంపిటిసి సావనపల్లి వనజ అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముస్కానిపేట గ్రామంలో 2020వ సంవత్సరంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పటి నుండి 6సంవత్సరాల పాటు ఎంతోమంది కూలీలు కష్టపడితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇస్తే గత ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకొని ఊరురా పచ్చదనం ఉండాలని ప్రతి పల్లెకు ప్రకృతివనం ఏర్పాటు చేస్తే వృక్షాలను ఒక్కరోజులో నరికి వేశారు.గత గ్రామపంచాయతీ పాలకవర్గం అక్కడ పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేసే సందర్భం లోనే, అది ఎండోమెంట్ భూమి అని అక్కడ అప్పటికే ఫంక్షన్ హాల్ కోసం భూమి పూజ జరిగిందని మిగిలిన భూమి పార్కింగ్‌కి మాత్రమే సరిపోతుందని విమర్శలు వచ్చిన అప్పటి పాలక వర్గం మొండిగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ జరిపి ఇందులో ఎవరి పాత్ర ఉందొ బయటకు తీసి జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం

**- మూసం రమేష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ రానున్న మున్సిపల్ ఎన్నికల పోటీలో ఉంటుందని సిపిఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ కోరారు.బి వై నగర్ అమృత్ లాల్ శుక్ల కార్మిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు. సిపిఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను అదరించి గెలిపించాలన్నారు.ప్రస్తుత పరిస్థితులు రాజకీయాలు వ్యాపారంగా మారిపోయాయి, డబ్బులు వెచ్చించి గెలిచి మళ్ళీ డబ్బులు సంపాదించుకోవాలన్నా ఆకాంక్ష తప్ప ప్రజలకు సేవ చేయాలని నీతి నిజాయితీగా ఉండాలని భావన లేకుండా పోయిందన్నారు.మున్సిపల్‌లో ప్రశ్నించే గొంతుక లేకుండా పోవడంతో అవినీతి పెరిగిపోయి, ప్రజా సమస్యలను పక్కదారి పడుతున్నాయని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి,కోడం రమణ,సిపిఎం సీనియర్ నాయకులు రాపల్లి రమేష్,నాయకులు కోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వరి పంటలకు సకాలంలో నీరు అందించాలి

**సూర్య చందుర్తి**



పంట పొలాలకు సకాలంలో స్థానిక కాలువ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నీటితో నింపాలని స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నర్సింగాపూర్ గ్రామ రైతులకు గ్రామంలో ఎల్లంపల్లి కాల్వ ద్వారా గ్రావిటీ కెనాల్ కలదు ఈ కెనాల్ ద్వారా స్థానికంగా ఉన్న చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని ఇప్పటినుండి ఎండాకాలం అయిపోయే లోపల స్థానిక కాలువలో గాని అలాగే చెరువులలో పూర్తిస్థాయిలో నింపి నట్లైతే రైతులకు పండించిన పంట చేతికి రావడం జరుగుతుంది కావున తమరు సంబంధించిన అధికారులతో మాట్లాడి త్వరగా కాలువ వచ్చి నీటితో నింపివలసిందిగా వినతి పంత్రం లో పేర్కొన్నారు సకాలంలో నీటిని విడుదల చేయకపోతే రైతులు అందరం కలిసి ప్రభుత్వనికి వ్యతిరేకంగా ఎంతటి పోరాటంగా సిద్ధంగా ఉంటాం తెలియచేయటం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు పెరుక గంగరాజు, కుంట పర్శరాములు, ఉప్పల అంజయ్య, ముప్పిడి సత్తయ్య, చింతకుంట శ్రీనివాస్ కట్ల రాజు కొలకాని నరేష్, ఉప్పుల నవీన్ కుమార్ మామిడాల శ్రీనివాస్ చిట్యాల రాజు రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో జీఎం మధుసూదన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కన్నాల గ్రామంలో కన్నాల గ్రామ సర్పంచ్ గట్టయ్య, నాగారం సర్పంచ్ బి.శ్రీదేవి, శ్రీ వేంకటేశ్వర యూత్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని సన్ రైజ్ హాస్పిటల్స్ సహకారంతో "ఉచిత వైద్య శిబిరం" నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంకు ఆర్జీ-3 జిఎం సుంకర మధుసూదన్ హాజరై మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్, జమేదార్ కందుల సదయ్య, సీనియర్ సెక్యూరిటీ గార్డ్ సూదుల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్వో, ఎస్సైలను మర్యాదపూర్వంగా కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్

**సూర్య బోయినపల్లి**



నూతనంగా ఎన్నికైన తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్,ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్ వార్డు సభ్యులతో కలిసి సోమవారం బోయినపల్లి ఎమ్మార్వో నారాయణరెడ్డి, ఎస్సై రమాకాంత్ లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి తోడ్పాటు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మునిగల రాజు,సీనియర్ నాయకులు పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి ఆనందం,నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి సన్మానించిన రెడ్డి సంఘం

**సూర్య బోయినపల్లి**



మండలంలోని తడగొండ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గము సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,ఉపసర్పంచ్ చెపురి వెంకటేష్, వార్డు సభ్యులను రెడ్డి సంఘం అధ్యక్ష, కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ మీరు నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అన్నారు. రెడ్డి సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో... ప్రవీణ్ మృతదేహాన్ని స్వగ్రామానికి వచ్చేలా చర్యలు

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రానికి చెందిన మేకల ప్రవీణ్ అనే యువకుడు ఆరు నెలల క్రితం యూరప్ దేశమైన ఆర్మేనియాకి ఉపాధి కోసం వలసజీవిగా వెళ్లి, రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణం చెందాడని అతని మృతదేహాన్ని తిరిగి తన సొంత గ్రామానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌ని సంప్రదించగానే, వెనువెంటనే విదే శాంగ శాఖ అధికారులతో సంప్రదించి, వీలైనంత త్వరగా ప్రవీణ్ మృత్‌దేహం స్వగ్రామానికి తరలించే ఏర్పాటు పూర్తి చేయాలని విదేశాంగ శాఖ ను కోరడం జరిగినది.శోకతప్తంలో నిండిన ప్రవీణ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన బండి సంజయ్ కుమార్.

## యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు**

**- విగ్రహానికి పూలమాలలు వేసిన సర్పంచ్ మల్లుగారి పద్మ, పాలకవర్గ సభ్యులు**

**సూర్య గంభీరావుపేట**

యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ పేర్కొన్నారు. సోమవారం వివేకనంద జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ పాలక వర్గం, నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈవో వినీల్ రెడ్డి, వార్డు సభ్యులు ఎగదండి స్వామి, రెడ్డి మల్ల రాజనర్సు, కరువారి శంకర్ పిట్ల శ్రీమతి మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సయ్య గౌడ్, బిజెపి మండలాధ్యక్షుడు కోడే రమేష్, నాయకులు తొట్ట మల్లేష్, మల్యాల రాజ్వీర్, గంట అశోక్, లింగం యాదవ్, బండ రమేష్ ప్రసాద్ రెడ్డి శ్రీనివాస్ శంకర్ అబిలాష్ దేవేందర్ లతో పాటు పలువురు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన హిందూధర్మానికి జీవంపోసిన వివేకానంద

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బ్రిటీష్ దమనకాండ కారణంగా ప్రాభవాన్ని కోల్పోయిన సనాతన హింధూధర్మానికి పునరుజ్జీవనం పోసిన ఆధ్యాత్మిక వారధిగా స్వామీవివేకానంద నిలిచారని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ సభుడు మారం సందీప్ అన్నారు. వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని సోమవారం పెద్దపల్లిలో జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ, నాలుగువందల ఏల్లు విదేశీదాడిలో అస్తిత్వం కోల్పోయిన హిందూసంస్కృతి మృత్యుముఖంలోకి వెళ్ళిపోతున్న తరుణంలో



విశ్వగురువుగా నేతృత్వం వహించగల సనాతన సంస్కృతిని తిరిగి జీవంపోశారని తెలిపారు. ప్రపంచ మానవులకు ప్రేరణ శాంతి మోక్షమార్గాన్ని చూపించిన యుగపురుషుడ వివేకానంద అని కొనియాడారు. 1863 జనవరి 12న కలకత్తాలో భువనేశ్వరిదేవి-విశ్వనాథదత్తకు జన్మించిన నరేంద్రుడు, రామకృష్ణ పరమహంస శిష్యరికంలో వివేకాన్ని సముపార్జించి వివేకానందగా ప్రపంచమన్ననలను పొందాడని గుర్తు చేశారు. స్వామి వివేకానంద ప్రసంగాలు భారత స్వాతంత్ర ఉద్యమానికి స్వాతంత్రయోధులకు ప్రేరణ అందించాయన్నారు. దేశాన్ని విశ్వగురువుగా నిలపడానికి వివేకానంద ప్రేరణతో 78యేళ్ళుగా దేశంకోసం పనిచేస్తున్న జాతీయవాద విద్యార్థి సంస్థలైన ఏబీవీపీ ద్వారా ఈ దేశసేవ చేయాలని సందీప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ గణేష్, నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్, నాయకులు పవన్, అరవింద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో నర్సరీల నిర్వహణపై శిక్షణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2026- 27 నర్సరీ నిర్వహణకు సంబంధించిన శిక్షణను స్థానిక ఎంపీడీవో రామ్మోహన్ చారి ఆధ్వర్యంలో మండలంలోని తారుపల్లి గ్రామపంచాయతీ నర్సరీలో నిర్వహించారు.ఈ శిక్షణకు మండలంలోని 24 గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు. ఈ శిక్షణను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు మంగీలాల్, వాయు కుమార్ అలాగే టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ అందించారు.ఇందులో నర్సరీ ప్రారంభం నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,బ్యాగు ఫిల్లింగ్ చేయు విధానం, బ్యాగులు కన్వర్షన్స్ చేయు విధానం, గడ్డి కలుపు తీయుట, పురుగుల నివారణ తదితర అంశములపై మౌఖికంగా, ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తారుపల్లి గ్రామ సర్పంచ్ గాజనవేన స్వరూప- సదయ్య, ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీఓ ఆరిఫ్ హుస్సేన్, ఏపీవో మంజుల, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, మమత, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి & జాతీయ యూత్ డే వేడుకలు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలో సోమవారం స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా వేడుకలు ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ యూత్ డేను పురస్కరించుకొని యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ పాల్గొని స్వామి వివేకానంద జీవితం, ఆయన ఆదర్శాలు యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. యువత దేశ భవిష్యత్తుకు మూలస్తంభమని, వివేకానంద బోధనలను ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజలి,వార్డు సభ్యులు మామిడాల రమేష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పల్లెర్ల కార్తీక్, నరేందర్, అడ్డగుంట తిరుపతి, బాసంపల్లి వినోద్, అడ్డగుంట రవి గౌడ్, నాగేంద్ర, అనిల్, సుమన్, శంకర్, ప్రతాప్, శ్రీకాంత్, కోడూరి శ్రీనివాస్, ప్రదీప్, ప్రశాంత్, రాకేష్, సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిమి సంహారక మందు తాగి వివాహిత ఆత్మ హత్య

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవపూర్ గ్రామానికి చెందిన పోగుల కావ్య అలియాస్ గుండ కావ్య (23) ఆదివారం రాత్రి క్రిమి సంహారక మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపెల్లి గ్రామానికి చెందిన కావ్య కు గుండా శ్రావణ్ తో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. భర్తతో పాటు కుటుంబ సభ్యులు అదనపు కట్నం వేధింపులతో ఇంట్లో గొడవలతో మనస్థాపం చెంది మందు తాగి ఆత్మ హత్య కు పాల్పడినట్లు తెలిపారు. వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. పోస్ట్ మార్టం కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి పోగుల రాజమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై మల్లేశం తెలిపారు.

## ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారతీయ సనాతన ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహాతపస్వి, తన సందేశాల ద్వారా భారత జాతిని జాగృతం చేసిన మహర్షి, అణువణువున దేశభక్తి ధార్మిక శక్తిని నింపిన దేవర్షి, యువతకు చిరకాల మార్గదర్శి అయిన స్వామి వివేకానంద 163వ జయంతిని ఈ సందర్భంగా ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనత యువ మోర్చా 8వ కాలనీ మండల అధ్యక్షుడు ఐలవేణి అనిల్ కుమార్, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అలాగే రామంచ శ్రావణ్, అఖిల్ గౌడ్, అడ్వకేట్ సురేష్ పటేల్, లింగం నాయక్లు శివాజీ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షుడు రామంచ శ్రావణ్, జంగపెల్లి అరవింద్, యూత్ సభ్యులు విక్కీ, అనిల్, సాయి, శివ, జితేంద్ర, ప్రవీణ్, ప్రణవ్, గని, బుర్రి అఖిల్, సాయి జస్వంత్, ఈశ్వర్ నాయక్, స్పందన స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేకానంద స్ఫూర్తితో మెలగాలి

**సూర్య జూలపల్లి**



యువత వివేకనందుని స్ఫూర్తితో మెలగాలని బీజేపీ నాయకులు తీగల అశోక్ అన్నారు. సోమవారం పెద్దాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భవిష్యత్తు తరాలకు మార్గదర్శి. ఆయన సందేశాలు సూటిగా హృదయాన్ని తాకుతాయి. కొన్నింటిని గుర్తు చేసుకుందాం. 'లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకూ విశ్రమించకండి. లేవండి! మేల్కొనండి!.. మిమ్మల్ని మీరు మేల్కొల్పుకొని ఇతరులను మేల్కొల్పండి! ఇకపై నిద్రించకండి!.. మీరు మరణించే లోపే జీవిత పరమావధిని సాధించండి. లేవండి! మేల్కొనండి!.. గమ్యం చేరేవరకూ ఎక్కడా నిలవకండి.. ఎప్పటికీ జాగృతంగానే ఉండండి.. బలమే జీవితం, బలహీనతే మరణం.. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనసున్న యువత ఈ దేశానికి కావాలి..'ఆధునిక యువతపైనే నాకు విశ్వాసం ఉంది.. నేను నిర్మించిన ధర్మాన్ని దేశమంతా వ్యాప్తి చేసేది యువతే అని చాటి చెప్పారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత అనుసరించాలి.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంకెండ్ల నర్సయ్య,కొక్కుల భద్రయ్య, ఒడ్నాల శేఖర్, పెసరు రాజు,పెసరు అంజయ్య,చిప్ప వెంకటేశం, నేరెళ్ల శ్రీనివాస్,మల్కాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ముఖ్యమంత్రి క్రీడాజ్యోతి కప్ ర్యాలీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు తీసుకొచ్చిన చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా జ్యోతి ర్యాలీని మండల కేంద్రంలో నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా యువజన క్రీడ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో చీఫ్ మినిస్టర్ కప్ క్రీడాజ్యోతి తో ప్రధాన రహదారి వెంబడి క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్ లు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిబను వెలికి తీయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ ఆఫ్ క్రీడ పోటీలో నిర్వహించుటకు ఏర్పాటు చేసిందన్నారు, ఇప్పటికీ వీటి నిర్వహణకు ఏర్పడిన కమిటీలు, క్రీడ స్థలాలను గుర్తించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొదటగా మండల స్థాయిలో, ఆ తర్వాత జిల్లా స్థాయిలో, ఆటలు నిర్వహణ ఉంటుందని తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం పెద్దపెల్లి పట్టణంలో పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, వొల్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పోగుల రాజు, మోసంపల్లి శ్రీధర్, ముంజ రాజేంద్ర ప్రసాద్, గాదాసి సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, శిలారపు మహేష్,మధు కుక్క అంజి, సాయి పలువురు పాల్గొన్నారు.

## రంగాపూర్ లో ముగ్గుల పోటీలు

**- గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో స్వర్గీయ ఆకుల శ్రీనివాస్ పటేల్ జ్ఞాపకార్థం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సర్పంచ్ గంట రమేష్, ఉప సర్పంచ్ శ్రావణ్, వార్డు సభ్యులు మహిళలు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్న మాజీ ఎంపీపీ

**- గోపగోని సారయ్య గౌడ్ ను అభినందిస్తున్న మండల ప్రజలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వివేకానంద జన్మదిన సందర్భంగా సోమవారం హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో శ్రీస్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. ప్రజా ప్రతినిధిగా ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ గా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ, గత 30 సంవత్సరాలుగా ప్రజలందరికీ ఎన్నో సేవలు అందించి నందుకు గాను, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ మరియు ఆది లీల ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ కు మాజీ మంత్రి సముద్రాల వేణు గోపాల చారి, వకులాభరణం కృష్ణమోహన్, మెజిస్ట్రేట్ టీ నర్సిరెడ్డి చేతుల మీదుగా శ్రీ వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ఎల్లవేళలా ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్న గోపగోని సారయ్య గౌడ్ మరిన్ని గొప్ప గొప్ప పదవుల్లో ఉండాలని కోరుకుంటున్నామని అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షుడు కేసిరాజు రాంప్రసాద్, ఆ శాఖ తెలంగాణ విభాగం ప్రధాన కార్యదర్శి ఇప్పలపల్లి చంద్రహాస్, ఆది లీల ఫౌండేషన్ న్యూఢిల్లీ ఫౌండర్ చైర్మన్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.